# మిర్చి మార్కెట్ యార్డును పున:నిర్మించాలి

సీజన్ ముగిసేలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

ఆదివారం 03, మార్చి 2024 16 పేజీలు



# ఈకేవైసీతో.. గందరగోళం

## సమస్య పరిష్కారానికి ప్రయత్నించని అధికార యంత్రాంగం

ఈకేవైసీ సహకరించక వృద్ధులు...

చేయిస్తే నూతన కార్డు రాదనే అయోమయంలో యువకులు

రేషన్ పంపిణీలో అమలు చేస్తున్న కేవైసీ విధానం ఎక్కడ ..?

ఉమ్మడి జిల్లాలో నేటికీ ఈకేవైసీ కాని లబ్ధిదారులు 24 శాతం

అత్యధికంగా ఏఎఫ్ఎస్‌సీ కార్డు లబ్ధిదారులే ఈకేవైసీ పెండింగ్

2వ పేజీలో...

**ఖమ్మం ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్‌కార్డును ప్రమాణికంగా చేస్తూ అమలు చేస్తామని ప్రకటించడంతో మరొకసారి రేషన్‌కార్డు ప్రాముఖ్యత అమాంతం పెరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో రేషన్‌కార్డులు కేవలం నిత్యావసర వస్తువులను పొందుటకే అమలు చేయగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు పథకాల అమలుకు రేషన్‌కార్డు అనుసంధానం చేసింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న అర్హత కలిగిన ప్రతి కుటుంబం రేషన్‌కార్డు పట్ల ఆసక్తి పెరిగింది. అయితే దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి రేషన్‌కార్డులోని లబ్ధిదారుడు ఈకేవైసీ ద్వారా ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడి సుమారు ఆరు నెలలు కావస్తుంది. అయితే ఈకేవైసీ విధానాన్ని చివరి అవకాశంగా జనవరి 31 తేదీలు ప్రకటించగా అప్పటికి అనేకమంది లబ్ధిదారులు పెండింగ్‌లో ఉన్నారని ఇటు లబ్ధిదారుల నుండి అటు రాష్ట్ర ప్రభుత్వం నుండి విన్నపం చేసుకోవడంతో 29 ఫిబ్రవరి 2024 వరకు పూర్తి స్థాయిలో ఈకేవైసీ పూర్తి చేయాలని ఇదే చివరి అవకాశం అని తెలియజేసింది.



# నగరంలో గంజాయిపై ఉక్కుపాదం

ముగ్గురు వ్యక్తుల నుంచి కొనుగోలు

మొత్తం 23 మంది అరెస్టు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

16 లో..

# మార్కెట్‌కు.. మహర్దశ!

అధునాతన హంగులతో కాంప్లెక్స్

ఒకప్పుడు మొండామార్కెట్‌తో ఇల్లెందు మార్కెట్ పోటీ

బ్రిటీష్ హయాంలో నిర్మాణం..

పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కోరం కృషి

IIIవ పేజీలో...



# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




16 లో..

# ఈకేవైసీతో గందరగోళం

**(మొదటి పేజీ తరువాయి..)**

నేటికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఫిబ్రవరి చివరి నాటికి 73.27 శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తి అయ్యింది. ఇంకా 26.73 శాతం లబ్దిదారులు పెండింగ్‌లో ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 2,93,303 రేషన్‌కార్డులకు గాను, 8,40, 122 మంది లబ్దిదారులు కలిగి ఉండగా వీరిలో 6,16,208 లబ్దిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారు. దీనిని బట్టి జిల్లాలో 73.35 శాతం పూర్తి అయ్యి 26.65 శాతం పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో 4,12,344 రేషన్‌కార్డులకు గాను 11,31,776 మంది లబ్దిదారులు కలిగి ఉన్నారు. వీరిలో 9,02,785 మంది లబ్దిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉన్నారు. కాగా .. ఇంకాను 2,28,991 మంది లబ్దిదారులు పెండింగ్‌లో ఉండి జిల్లా వ్యాప్తంగా 79.77 శాతం మేరకు ఈకేవైసీ పూర్తి కాగా 20.23 శాతం పెండింగ్‌లో ఉన్నారు. ఫిబ్రవరి నెల చివరి నాటికి జరిగిన ఈకేవైసీ లెక్కల ప్రకారం రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లా 4వ స్థానంలో నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుకు ఈకేవైసీ తప్పనిసరి అని పలు దఫాలుగా అవకాశాలు కల్పిస్తూ ప్రచారం చేస్తున్న ఇంకా 26.73 శాతం రాష్ట్ర వ్యాప్తంగా ఎందుకు ఈకేవైసీ చేయించుకోవడం లేదు అనే కోణంలో ఏ ఒక్క అధికారి ఆలోచించిన దాఖలాలు కనపడడం లేదు. దీనిపై ప్రభాతవార్త క్షేత్రస్థాయిలో పరిశీలించగా .. అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి...

**-రేషన్ పంపిణీలో అమలు చేస్తున్న కేవైసీ విధానం ఎక్కడ ..?**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ షాపుల్లో ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రతిఒక్క కార్డు దారుడు స్వయంగా చౌకదుకాణాలకు వెళ్ళి ఆన్‌లైన్ మిషన్‌లో వేలిముద్ర వేసి నిత్యావసర వస్తువులు పొందే విధంగా ఆచరణలోకి తెచ్చారు. ఇట్టి ఆచరణలో అనేక సమస్యలు వెల్లువెత్తడంతో పలు దఫాలుగా సమస్యల పరిష్కారం దశలో ఆన్‌లైన్ విధానంలో మార్పులు చేర్పులు చేస్తూ వచ్చారు. ముఖ్యంగా వృద్దులకు, గృహిణీలకు, చిన్నపిల్లలకు వేలిముద్ర పడక నిత్యావసర వస్తువులు పొందలేకపోతున్నామని తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు ధరఖాస్తుల వెల్లవ రావడంతో వేలిముద్రతో పాటు ఐరీస్ విధానం ద్వారా సమస్యకు కొంత పరిష్కారం చూపించారు. అయినప్పటికి ఎక్కువశాతం వృద్దులలో వ్రేళ్ళపై ఉండే రేఖలు అరిగిపోవడం, కంటిలో రెటినా దెబ్బతినడం వల్ల ఈ రెండు విధానాలు పనిచేయక నిత్యావసర వస్తువులు నష్టపోతున్నామని, వయస్సు రీత్యా నిత్యావసర వస్తువులు తీసుకురాలేకపోతున్నామని, మాకు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గం చూపమని వేడుకున్నారు. దీనిపై సమాలోచించిన ప్రభుత్వం ఇటువంటి సమస్యలు ఉన్న వృద్దులను వారి యొక్క ఫోన్ నెంబర్‌ను ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని సూచించింది. దాంతో లబ్దిదారులు కుటుంబంలో ఒకరు, ఇద్దరు వారి యొక్క ఫోన్ నెంబర్‌లను ఆధార్‌కు అనుసంధానం చేసుకున్నారు. అప్పటి నుండి కార్డులో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు ఉన్న వారు ఓటీపీ విధానం ద్వారా నిత్యావసర వస్తువులు తీసుకుంటున్నారు. ఓటీపీల ద్వారా లబ్దిదారులను ఆధార్‌కు అనుసంధానం చేసే కేవైసీ విధానాన్ని పూర్తిగా నిలిపివేసి కేవలం ఈకేవైసీ విధానాన్ని మాత్రమే అమలు చేయడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లబ్దిదారులను ఇరుకులు, పరుగులు పెట్టించి ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింకప్ చేయించి కేవైసీ విధానాన్ని అమలు చేయకపోవడంపై అధికారులను లబ్దిదారులు నిలదీస్తున్నారు.

**-ఈకేవైసీ సహకరించక వృద్దులు... చేయిస్తే నూతన కార్డు రాదనే ఆయోమయంలో యువకులు**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్‌కార్డు లబ్దిదారులకు ఈకేవైసీ విధానం అనేకమంది వృద్దులకు గుదిబండగా మారింది. ఈకేవైసీ విధానం ప్రకారం లబ్దిదారుడు నేరుగా చౌకదుకాణాలలోకి వెళ్ళి అక్కడ ఉన్న ఈ పాస్ మిషన్‌లలో తన థంబ్ ఇంప్రెషన్ కానీ, ఐరీస్ కానీ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అనేకమంది వృద్దులు, పిల్లలకు ఈ రెండు విధానాలు ఈకేవైసీకి సహకరించకపోవడంతో ఏమీ చేయాలో అర్థం కాక, ఎవరికి చెప్పాలో తెలియక ఇటు చౌకదుకాణ డీలర్‌ల వద్ద వాపోతున్నారు. దీనిపై ఇటు డీలర్‌ల వద్ద కానీ, అటు రెవెన్యూ, సివిల్‌సప్లై అధికారుల వద్ద కానీ సరైన సమాచారం లేకపోవడంతో దాటవేసే దోరణిలో ఉన్నారని లబ్దిదారులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా అనేకమంది యువకులు, యువతులు వివాహాలు జరిగి తల్లిదండ్రుల నుండి వేరు పడి ఉంటున్నప్పటికి కొత్త రేషన్‌కార్డు కొరకు మీ సేవల ద్వారా ధరఖాస్తు చేసుకుని ఉన్న వారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 50వేలు పైబడి ఉంటారని అధికారులు తెలియజేస్తున్నారు. కానీ నేటి వరకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ప్రస్తుతం వారి యొక్క పేర్లు తల్లిదండ్రుల కార్డుల్లో పేర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం తమ తమ తల్లిదండ్రుల కార్డుల్లో ఉన్న పేరుతో ఈకేవైసీ చేపిస్తే కొత్త కార్డు రాదనే అనుమానంతో అనేకమంది యువత నేటికి ఈకేవైసీ చేయించుటకు మొగ్గు చూపడం లేదని సమాచారం. ఇటు వృద్దులు ఈకేవైసీ సహకరించక ... యువత ఈకేవైసీ చేయిస్తే నూతన కార్డు రాదనే గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారు.

## మిర్చిమార్కెట్ యార్డును పున:నిర్మించాలి

**ఖమ్మం, మార్చి2, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

మిర్చి మార్కెట్ యార్డును పున:నిర్మించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీజన్ ముగిసేలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పున:నిర్మించుటకు మార్కెటింగ్ వాఖ సంచాలకులు జి.లక్ష్మీబాయి, ఇతర అధికారులతో చర్చించారు. ఖమ్మం మార్కెట్ యార్డ్‌కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజువారి గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారాపై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయం గురించి కులంకుశంగా వివరించడం జరిగింది. ప్రస్తుతం ప్రతిరోజు దాదాపుగా 70 నుంచి 80వేల బస్తాల మిరిచ రాబడి మార్కెట్ యార్డ్‌కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దాదాపు 2లక్షల బస్తాల వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటంకం లేకుండా వసతులు కల్పించే విధంగా మార్కెట్‌ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్ని విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్‌ని పూర్తి స్థాయిలో అధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారులు అవసరాలు తీర్చే విధంగా 16.80ఎకరాల విస్తీర్ణంతో పున :నిర్మించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ పున :నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00కోట్లు ఖర్చు అవుతుందని ఇంజనీరింగ్ విభాగం ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్‌లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటి ఆర్థిక స్తితిగతులను పరిగణలోనికి తీసుకొని పున :నిర్మాణ పనులు అన్ని ఒకేసారి కాకుండా దశలవారీగా పనులు పూర్తి చేయుటకు కాలపరిధితో కూడిన రోడ్‌మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

## విద్యుత్ వినయోగదారులకు జీరోబిల్లులు అందజేసిన ఎంపీపీ

**అశ్వాపురం,మార్చి02,ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా ఎం పీపీ ముత్తినేని సుజాత శనివారం మండలకేంద్రంలోని మంచికంటినగర్ నెల్లి పాకబంజర పంచాయతీలో 200 యూనిట్లలోపు కరెంటు జీరో బిల్లులను తీసి విద్యుత్ వినియోగదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ మొండికుంట రామచంద్రాపురం ఎంపీటీసీలు కమటం నరేష్ గాదె జయ నెల్లిపాకబంజర మాజీ ఉపసర్పంచ్ అక్కినె అచ్యుతరామారావు కాంగ్రెస్ నాయకులు బిక్కసాని సత్యనా రాయణ వలబోజు మురళీకృష్ణ వరప్రసాద్ ఎస్‌కే నాగుల్‌మీరా అన్సారి కర్రి భువన సంతోష్ విద్యుత్ అధికారులు ఏఈ మనిదీప్ లైన్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## 4న జరిగే ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, మార్చి2, ప్రభాతవార్త:**

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచున్నందున రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమవుటచే వచ్చే సోమవారం అనగా మార్చి4న సత్తుపల్లి పట్టణంలో చేపట్టనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఖమ్మం కలెక్టరేట్‌లోనూ ఉండదని ప్రజలు గమనించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## సీపీఐ(మావోయిస్టు) మిలీషియా డిప్యూటీ కమాండర్ అరెస్టు

**-మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలి**

**-ఏఎస్పీ పరితోష్ పంకజ్ పరితోష్**

**భద్రాచలం/దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

నిషేధిత సీపీఐ(మావోయిస్టు) మిలీషియా డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని సాకిలేరు గ్రామానికి చెందిన కారం వెంకటేష్ అలియాస్ వెంకను దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది శనివారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం విలేకర్లకు తెలిపారు. శనివారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మిలీషియా డిప్యూటీ కమాండర్ కారం వెంకటేష్ అరెస్టును చూపించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామం సమీపంలో దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పైడిగూడెం దగ్గర సంయుక్తంగా నిర్వహించిన వాహనతనిఖీల్లో నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకు చెందిన మిలీషియా డిప్యూటీ కమాండర్ కారం వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నామని ఆయన తెలిపారు. అరెస్టు వ్యక్తి బాల్యం నుండే నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన బాలల సంఘం సభ్యుడిగా పనిచేస్తూ 2017వ సంవత్సరంలో సాకిలేరు ఆర్‌పీసీ మిలీషియా సభ్యుడిగా నియమించబడ్డాడని, 2022వ సంవత్సరంలో మిలీషియా డిప్యూటీ కమాండర్‌గా ప్రమోషన్ పొందాడని, మిలీషియా సభ్యుడిగా ఉన్నప్పుడు బర్మర్ తుపాకీని డిప్యూటీ కమాండర్‌గా ఉన్నప్పుడు 12 బోర్ తుపాకిని కలిగి ఉండేవాడని, 2017వ సంవత్సరంలో సాకిలేరు గ్రామం వద్ద పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల ఘటనతో పాటు ఇటీవల పోటకపల్లి, దుబ్బమరకసీఆర్‌పీఎఫ్ క్యాంపులపై దాడి చేసిన ముఖ్యమైన సంఘటనలతో పాటు పలు నేరాల్లో పాల్గొన్నాడని, అరెస్టు కాబడ్డిన కారం వెంకటేష్‌ను జ్యుడిషియన్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**-మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలి**

నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీలో ఆదివాసీ ప్రజల్లో ఆదరణ, నమ్మకం కోల్పోయిందని, అటవీ ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యి కాలం చెల్లిన సిద్ధాంతాలతో కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్ళే లక్ష్యంగా పనిచేసి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోయిస్టులు, వారి సానుభూతి పరులు లొంగిపోయి సాధారణ జనజీవన స్రవంతిలో గడపాలని, లొంగిపోయిన దళసభ్యులకు గాని, మిలీషియా సభ్యులు గాని సమీప పోలీసు స్టేషన్‌లో గాని, జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో గాని సంప్రదించి లొంగిపోవాలని ఏఎస్పీ విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన దళసభ్యులకు, మిలీషియా సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందాల్సిన అన్ని ప్రతిఫలాలను అందించడానికి భద్రాచలం పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఏఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్, సెకండ్ ఇన్ కమాండెంట్ ఎంఎస్ ప్రీత, దుమ్ముగూడెం సీఐ బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

**కరకగూడెం,ప్రభాతవార్త:**

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి కరకగూడెం పోలీస్‌వారి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పోస్టర్ల ద్వారా పిలుపునిచ్చారు.. ఈ మేరకు స్థానిక ఎస్సై ఎ రాజేందర్ మాట్లాడుతూ.. కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టుపార్టీ తెలంగాణలో మనుగడను ఎప్పుడో కోల్పోయింది. ప్రస్తుతం పనిచేసే నాయకులు, దళ సభ్యుల కోసం వారి కుటుంబాలు ఎదుచూస్తున్నాయని ఇప్పటికైనా మీ కుటుంబ సభ్యుల కోసం మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేస్తున్నామని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే అన్నిరకాల ప్రతిఫలాలను అందజేసి పునరావాసం కల్పించే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఆయన తెలపారు.

# నేరాలు-దారుణాలు

## మండలంలో విచ్చలవిడిగా దొంగతనాలు

పెనుబల్లి, మార్చి 02, ప్రభాతవార్త

పెనుబల్లి మండల పరిధిలోని అనేక గ్రామాల్లోని దుకాణాల్లోనూ, దేవాలయాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వైర్లను, విద్యుత్ మోటార్ల ప్యానెల్ బోర్డులను, కేబుల్ వైర్లను విచ్చలవిడిగా దొంగలిస్తున్నారు. మరీ ముఖ్యంగా జాతీయ రహదారి ప్రక్కన కూత వేటు దూరంలో, లంకాసాగర్ క్రాస్ రోడ్‌లోని దుకాణాల్లో అర్ధరాత్రి యధేచ్ఛగా దుకాణాల షట్టర్లు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత నెల రోజుల నుండి పెనుబల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నా దొంగలను మాత్రం పట్టుకోలేకపోయారు. మండల పరిధిలోని రాథోని లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్‌ఫార్మర్లలోని లక్షల రూపాయలు విలువచేసే కాపర్‌వైర్‌ను దొంగలించడమే కాకుండా మండల పరిధిలోని తాళ్ళపెంట లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లను కూడా దొంగలించారు. ఇక మండల పరిధిలోని దేవాలయాల్లో దొంగతనాలకు అంతేలేదు. మండల పరిధిలోని సుమారు 20 దేవాలయాల్లో గత నెల రోజుల్లోనే దొంగలు హుండీలను ఎత్తుకుపోయి పగలగొట్టి నగదును ఎత్తుకెళుతున్నారు. ఇన్ని రకాలుగా దొంగతనాలు చేస్తున్న దొంగలను మాత్రం పట్టుకునే నాధుడే లేడు. వేసవి కాలం రాకముందే అనేక మార్గాల్లో దొంగలు దొంగతనాలకు పాల్పడుతుండటంతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా దుకాణదారుల యజమానులు, రైతాంగం తీవ్ర భయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకోవడంలోనే, దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిపెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 4న సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి




సత్తుపల్లి,మార్చి 2, ప్రభాతవార్త:

ఈనెల 4వ తేదీన ఖమ్మం ఎంపి గార్డెన్‌లో నిర్వహించే సిపిఐ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింరావు పునిచ్చారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి యూనియన్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో విధి విధానాలను రూపొందించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కోనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చావా వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోట్ల ప్రసాద్, సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ షాబీర్‌పాషా, కంట్రోల్ కమిషన్ చైర్మన్ మౌలానా,దండి సురేష్‌లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సత్తుపల్లి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ,సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శి దండు ఆదినారాయణ, సత్తుపల్లి టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, మండల కార్యదర్శి తడికమళ్ల యోబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వడం గర్వంగా ఉంది

### -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :

ప్రతి నెల 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని చెప్పడానికి గర్వంగా ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీలో గృహజ్యోతి పథకం ప్రారంభించి జీరో బిల్లు కొట్టి అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన గృహజ్యోతి పథకం గత నెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారని అన్నారు. ప్రతి నెల 200 యూనిట్లు విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల శ్రీనివాసరావు దుర్మరణం





వైరా,మార్చి02,ప్రభాతవార్త:

వైరాలోని పాత బస్టాండ్ సమీపంలో జాతీయ ప్రధాన రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక వ్యాపారి రాయలసీమ శ్రీనివాసరావు దుర్మరణం చెందాడు. ఓ దుకాణంలో శ్రీనివాసరావు చిరు వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై పాత బస్టాండ్ సెంటర్ వద్ద రోడ్డు దాటుతుండగా తల్లాడ నుంచి ఖమ్మం వైపు వెళుతున్న కారు ఆయన ద్విచక్ర వాహనానికి ఢీకొంది. దీంతో శ్రీనివాసరావు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్నపాత బస్టాండ్‌కు చెందిన సయ్యద్‌పాషా, బాబాలు కూడా కారు తగలడంతో వారికి కూడా గాయాలయ్యాయి. శ్రీనివాసరావును 108 వాహనంలో ఖమ్మం తరలించగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ హెచ్‌ఎం



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని బాలపేట, అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాలలను తల్లాడ కాంప్లెక్స్ హెచ్‌ఎం పారుపల్లి ప్రసూన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధనా తీరును పరిశీలించి విద్యార్థుల చేత పాఠాలను చదివించడమే కాకుండా, వారి చేత వ్రాయించారు. ఈ సందర్భంగా రికార్డులను కూడా పరిశీలించి, ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించడంతో పాటు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, గ్రామాల్లో ప్రజలనుండి మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరోజిని, ఉపాధ్యాయులు భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన షేక్ గౌసియా

తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త



చిన్నతనం నుంచే పట్టుదలగా చదివి టిజిఇటి ఇంగ్లీష్ టీచర్‌గా ఉద్యోగం సాధించారు మండల పరిధిలోని తల్లాడ గ్రామానికి చెందిన షేక్ గౌసియా. ఒక వైపు విద్యను అభ్యసిస్తూనే స్థానిక బాలభారతి విద్యాలయంలో చదువుకున్న గౌసియా గత 21 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం చేస్తూనే ఒక ప్రణాళిక రూపొందించుకుని దాని ప్రకారం చదువుకుంటూ రెండవ ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించటం పట్ల గౌసియా ఉపాధ్యాయురాలైన కోటగిరి రాధా, కెవిఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఇంఛార్జి లగడపాటి మాధవి, తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గౌసియాను అభినందించారు.

## నిమిషం నిబంధన సడలింపు పట్ల హర్షం

అశ్వాపురం,మార్చి02,ప్రభాతవార్త.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం నిబంధన సడలించి 5నిమిషాల పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపట్ల టీజేఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.శనివారం టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి వగడాల కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిమిషం ఆలస్యం నిబంధనతో అనేకమంది విద్యార్థులు బలవన్మరణం పాలయ్యారని,5నిమిషాల గడువు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థులు సంతోషంగా వున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వివాహిత, యువకుడి మృతి

మధిరరూరల్, మార్చి 2, ప్రభాతవార్త:

ఈనెల 27వతేదీన మండల పరిధిలోని దెందుకూరు రైల్వే గేట్ వద్ద గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత, యువకుడు వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామానికి గంతాల శ్రీలక్ష్మీ(25) అదే గ్రామానికి చెందిన గంతాల సాయికృష్ణ(25) గతనెల 27వతేదీన గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి తీవ్రగాయాలపాలయ్యారు. శ్రీలక్ష్మీ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందగా, సాయికృష్ణ విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ఈమేరకు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తగూడెంలో పొంగులేటి ప్రసాదరెడ్డికి ఘన స్వాగతం



కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:

కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ఆధునాతన పద్ధతిలో గర్భసంచిని ఎటువంటి కోతలు లేకుండా ఆపరేషన్ చేసే పద్ధతులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పొంగులేటి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. నేటి ప్రపంచంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికంగా గర్భసంచికి సంబంధించిన సమస్యలే ఉన్నాయన్నారు. సమాజంలో ప్రతీరోజు కనపడే ప్రత్యక్ష దేవుళ్లు వైద్యులు అని అన్నారు. ఎంతో మంది ప్రాణాలు కాపాడటంలో తమ శక్తివంచన లేకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రయత్నిసానతరని, డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం హోటల్ సూర్యా ప్యాలెస్‌లో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరికరాల కంపెనీ ఈకో ప్రతినిధులు, డాక్టర్లు, సైంటిస్టులు, టెక్నీషియన్లు, కొత్వాల శ్రీనివాస్, నాగ సీతారాములు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కంభంపాటి ప్రసాదరావులు పాల్గొన్నారు.

## విడిజిగా నంబూరు మధు నామినేషన్

వైరా,మార్చి02,ప్రభాతవార్త:



లయన్ విడిజి2 నంబూరు మధుసూదన్‌రావు విడిజి1గా నామినేషన్ పత్రాలను జిల్లా నామినేషన్ కమిటీ చైర్మన్ లయన్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు నామినేషన్ కమిటీ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ గతంలో నంబూరు మధుసూదన్‌రావు ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోప్రతి క్లబ్‌ని సందర్శించి ప్రతి క్లబ్‌కు సేవా కార్యక్రమాలను అందించారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో అందరికి అందుబాటులో ఉంటారని, వారి యొక్క వృత్తి వ్యాపారం ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని, అనేక ట్రస్ట్‌లకు ట్రస్ట్‌గా ఉన్నారని, గతంలో అధ్యక్షులుగా జోన్ చైర్మన్‌గా రీజియన్ చైర్మన్‌గా జిల్లా కమిటీ సభ్యులుగా కొనసాగుతూ కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్‌గా, విడిజి2గా జిల్లాలో సేవలు అందించి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ మార్చి 10వ తారీఖున రీజియన్ 3 రీజన్ మీట్ ఉంటుందని, రీజన్3లో ఉన్న క్లబ్‌లన్నీ పాల్గొని జయప్రదం చేయాలని విడిజి1గా నంబూరి మధుసూదన్‌రావును ఏప్రిల్13న జరిగే జిల్లా కన్వెన్షన్‌గా నంబూరి మధుసూదన్‌రావును ఏప్రిల్13న జరిగే జిల్లా కన్వెన్షన్‌లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, మాదినేని సునీత, నంబూరి రామారావు, నాళ్ళ నాగేశ్వరరావు, వై.బుచ్చిరామారావు, పులి కృష్ణార్జున్‌రావు పాల్గొన్నారు.




# తల్లిదేవతను గుట్టకు సాగనంపిన భక్తజనం

**-తల్లిదేవత గుడికి వెళ్ళడంతో**

**ముగిసిన మారాయిగూడెం జాతర**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన మారాయిగూడెం గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలు అయిన శ్రీసమ్మక్క సారలమ్మల జాతర తల్లిదేవతను తిరిగి గుట్టకు తీసుకెళ్లడంతో శనివారం ముగిసింది. చిన్నమేడారంగా పిలువబడుతున్న మారాయిగూడెంలో నిర్వహించే శ్రీసమ్మక్క సారలమ్మల జాతర ఫిబ్రవరి 27వ తేదీ నుండి ఘనంగా ప్రారంభమైంది. గత ఐదు రోజులుగా జరుగుతున్న జాతరలో అనేకమంది భక్తులు శ్రీసమ్మక్క సారలమ్మలను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా జాతర చివరి రోజు తల్లిదేవతను గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో తిరిగి గుట్టకు తీసుకుని వెళ్ళారు. దీంతో తల్లిదేవత వన ప్రవేశం చేసింది. అత్యంత



భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ జాతరలో చుట్టుపక్కల గ్రామాల భక్తులే కాకుండా సమీప ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాల నుండి అనేకమంది భక్తులు అమ్మవార్లను దర్శించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. భక్తులకు కూడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా శానిటేషన్, త్రాగునీరు సౌకర్యాలను కల్పించారు. దేవరబాలలుగా సోడి శాంతమ్మ, అచ్చెమ్మలు వ్యవహరించగా జాతర నిర్వహణ కమిటీ జాతర ఏర్పాట్లను నిర్వహణను పర్యవేక్షించారు. మారాయిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించారు. వేలాదిమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మారాయిగూడెం గ్రామంలో సమ్మక్క సారలమ్మల జాతరను మాఘమాసంలో అత్యంత వైభవంగా నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఎటపాక సబ్ స్టేషన్‌లో లోడ్ పెరుగుతున్న నేపథ్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కొత్త బ్రేకర్స్ అమర్చుటకు గాను ఆదివారం పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ భద్రాచలం టౌన్ అధికారులు వెల్లడించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కానీ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని, ఆ సమయంలో కొన్ని చోట్ల విద్యుత్ అంతరాయం కలువచ్చునని పేర్కొన్నారు. కావున పట్టణ విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

## నేటి నుండి రాజీవ్‌గాంధీ అంతర్‌రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నేటి నుండి రాజీవ్‌గాంధీ మూడవ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నాయి. టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండవ బహుమతిగా రూ.25వేలు, మ్యాన్ ఆఫ్ ది సీరిస్‌గా రూ.5వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య లాంఛనంగా ప్రారంభించనున్నారు. టెన్నిస్ బాల్‌తో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయని, ప్రతి మ్యాచ్ నిర్దీత 10 ఓవర్‌లలో మాత్రమే జరుగునని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ వ్యవస్థాపకులు పొలమూరి బసవరాజు, కాపుల శ్రీను, అలీం, మణి, టోర్నమెంట్ నిర్వహక సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతానికై ర్యాలీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి, జిల్లా ఉపవైద్యాధికారి ఆదేశాల మేరకు డా.సుభాష్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రధాన కూడలలో పల్స్ పోలియో విజయవంతానికై వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సుభాష్ మాట్లాడుతూ .. ఆదివారం నుండి మూడు రోజుల పాటు పల్స్ పోలియో ఇమినేషన్ కార్యక్రమం నిర్వహించబడునని, ఈ కార్యక్రమంలో 0 - 5 సంవత్సరాలలోపు పిల్లందరికి మొదటి రోజే వందశాతం పల్స్ పోలియో చుక్కలు వేయించుకునే విధంగా వైద్యసిబ్బంది ఐసీడీఎస్, ఇతర స్వచ్ఛంద సంస్థ సహకారంతో చిన్నపిల్లందరూ పోలియో చుక్కలు అందేవిధంగా మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పట్టణంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 3,667 మంది ఉండగా 37 బూతులు, 4 రూట్స్, 3 ట్రాన్సిట్ పాయింట్స్‌లను బస్టాండ్ ఏరియా, టెంపుల్ ఏరియా, బ్రిడ్జి పాయింట్‌లలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలియజేశారు. అదేవిధంగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ సంచార జాతులు వారు ఎవరైనా ఉన్నట్లయితే వారికి కూడా తప్పకుండా పల్స్‌పోలియో చుక్కలు అందించనున్నట్లు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు, సీహెచ్‌వో కాంతమ్మ, హెచ్ఈవో కృష్ణయ్య, హెచ్ఈ శారద, హెచ్‌వీ సద్గుణవాణి పాల్గొన్నారు.

## ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారి ఔదార్యం

**-అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఆర్థిక సహాయం**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా శుక్రవారం జరిగిన సమావేశంలో మేము తోడున్నాం అంటూ అనారోగ్యానికి గురైన వృద్ధురాలికి వైద్య చికిత్స నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఐటీసీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రో.జయంత్‌కుమార్‌దాస్, సెక్రటరి కేవీఎస్ గోవిందరావు, రొటెరియన్‌లు చెంగల్‌రావు, డా.విజయ్‌కుమార్, చాంద్‌బాషా, నాగ మల్లేశ్వరరావు, సాయిరాం, బి.మోహన్‌రావు, మరదాన శ్రీనివాసరావు, రంజిత్, సూర్యప్రకాష్, బసప్ప రమేష్, సత్యనారాయణ, ఏసోబు, ఇతర సభ్యులు పాల్గొనగా రోటరాక్ట్ ప్రెసిడెంట్ నీలి మురళీ, సెక్రటరి గాయత్రి హాజరయ్యారు.



## సమాజానికి ఆదర్శప్రాయుడు దుద్దిళ్ల

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైం, మార్చి3, ప్రభాతవార్త:**

ప్రజాసేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీస్ కమిషనర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదవికే వన్నె తెచ్చిన ప్రజల కష్ట సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు. సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్యచేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డిసిపి గణేష్, ఎస్బీ ఏసిపి ప్రసన్నకుమార్, ఏఆర ఏసిపిలు నర్సయ్య, సుశీల్‌సింగ్, ఆర్‌ఐలు శ్రీశైలం, తిరుపతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి మే నెలలో సెలవులు ఇవ్వాలి

**-ఐసీడీఎస్ ప్రాజెక్టు ముందు అంగన్‌వాడీల ధర్నా**

*దుమ్ముగూడెం, మార్చి02, ప్రభాతవార్త :*

అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్‌లకు, ఆయాలకు మే నెలలో సెలవులు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పసిపిల్లలు, బాలింతలు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మార్చి 12 నుండి ఒకపూట అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతించాలని, మే నెల అంతా సెలవులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జీతం ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీడీపీవోకు అందజేశారు. అంగన్‌వాడీ టీచర్‌లు, కమలాదేవి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్‌కి ఇదేమీ శిక్ష

బోర్‌కి మోటార్ తగిలించండి మహాప్రభో
నీళ్లు లేక అల్లాడుతున్న ఎస్సీకాలనీ వాసులు
పంచాయతీ మోటారు వేయకుండా అడ్డుకున్న దుస్థితి



చింతకాని, మార్చి 02, (ప్రభాతవార్త)

దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదు అన్న చందంగా ఎస్సీ కాలనీ వాసులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులతో అల్లాడుతుంటే ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బోరు వేయించారు. కాని ఆ బోరుకు పంచాయతీ మోటారు పెట్టనీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రామకృష్ణాపురం అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి పెద్దబావి నీళ్లు లేక పూర్తిగా ఎండిపోయిందని తద్వారా గ్రామ ఎస్సీ కాలనీ వాసులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన కూరకుంట్ల రవీందర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన తన తండ్రి కూరకుంట్ల పెద్దసైదారెడ్డి జ్ఞాపకార్థంగా అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో బోరు వేయించారని తెలిపారు. ఆ బోరు వేసిరోజులు గడుస్తున్నా దానికి మోటారు పెట్టించలేని పరిస్థితి నెలకొందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి గ్రామ పంచాయతీకి సంబంధించినటువంటి మోటారు ఉన్నప్పటికీ ఆ మోటారు తీసుకు వచ్చి బోరు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు మండి పడుతున్నారు. ఒకవైపు నీళ్ల లేక అల్లాడుతుంటే కనీసం పట్టించుకోకుండా పంచాయతీ అధికారుల కళ్లముందే ఇంత జరుగుతున్నా కాని అధికారులు కనీసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ఏంటని వాపోతున్నారు. వేసిన బోరుకి పంచాయతీ నుంచైనా మోటారు బిగించే పరిస్థితి లేకుండా పోవడంతో ఇదేమి పరిస్థితిని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోరుకు మోటారు తగిలించి ఎస్సీ కాలనీ వాసులకు నీళ్లు అందించాలని పలువురు కోరుతున్నారు.

## వేగవంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం...

- రూ.1.45 కోట్ల నిధులతో పాల్వంచ మండలంలో అభివృద్ధి పనులు
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ రూరల్, మార్చి 2 -। (ప్రభాతవార్త):

వేగవంతంగా నియోజకవర్గాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేసుకుందామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన చంద్రాలగూడెం, యానంబైలు, రేకులగూడెం, మల్లారం, ఉల్వనూరు, సత్యనారాయణపురం, ప్రభాత్‌నగర్, ఇల్లెందులపాడు తండా, సూరారం, సోములగూడెంలో రూ.1.45 కోట్లతో చేపట్టే సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనతికాలంలోనే పల్లె పల్లెకు రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రూపొందించామని అన్నారు. తనపై



నమ్మకంతో ఓటేసి గెలిపించిన ఏజెన్సీ ప్రజల సకల సౌకర్యాలు కల్పించేంత వరకు విశ్రమించమని హామీ ఇచ్చారు. పదికాలాల పాటు అభివృద్ధి పనులు నిలిచి ఉండేలా చేపట్టాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజీల, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ డీఈ, సీడీపీవో, రూరల్ ఎస్సై, సీపీఐ నాయకులు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, కొత్త సురేష్, వైఎస్ గిరి, పాషా, హరీష్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, ఎర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'వార్త' కథనానికి స్పందన

శివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మధిరరూరల్, మార్చి 2, (ప్రభాతవార్త):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరొందిన మధిర శివాలయం వద్ద జరుగుతున్న జాతర ఏర్పాట్లను శనివారం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. శనివారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన 'దళారులకు ఆదాయ వనరుగా మారిన మధిర శివరాత్రి తిరునాళ్లు' అనే కథనానికి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించారు. మహాశివరాత్రి జాతరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు రానున్న దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ ఈవోను కోరారు. మడుపల్లి నుంచి శివాలయం వరకు వైరా నదిలో జరుగుతున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మునిసిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, కోరంపల్లి చంటి, బాణావత్ వెంకటరమణనాయక్, షేక్.బాజీ, రవి, పులిబండ్ల చిట్టిబాబు, బొల్లెద్దు రాజేందర్, ముప్వా వెంకయ్యబాబు, తలుపుల వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్, జహంగీర్, సిద్దంశెట్టి సందీప్, కోట డేవిడ్, పగిడిపల్లి డేవిడ్, తోట సాయి, బాహాటం వనజ పాల్గొన్నారు.

# పల్స్‌పోలియోకు ఏర్పాట్లు పూర్తి

మధిరరూరల్, మార్చి 2, (ప్రభాతవార్త):

మండలంలో ఆదివారం జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేశామని వైద్యాధికారులు వీరబాబు, పృథ్వీ తెలిపారు. మధిర మండలంలోని మాటూరుపేట, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలతోపాటు మధిరలో మొత్తం 46పల్స్ పోలియో బూత్‌లు, ఎస్టిమేటెడ్ చిల్డ్రన్ 3882మంది, ట్రాన్సిట్ బూత్‌లు 3, మొబైల్ బూతులు 2, మొత్తం నాలుగు రూట్లుగా విభజించి నలుగురు రూట్ ఆఫీసర్ల ద్వారా ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని 0నుంచి 5సంవత్సరాల్లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు.

## ప్రసాదరెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



చుంచుపల్లి, మార్చి 2 - (ప్రభాతవార్త):


మొదటిసారి కొత్తగూడెం వచ్చిన పొంగులేటి ప్రసాదరెడ్డి పర్యటన సందర్భంగా జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని విద్యానగర్‌కాలనీలో ఉన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సుజాతనగర్, చుంచుపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో జరగనున్న ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి శపదం చేసినట్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలను గెలిపించుకున్న ఘనత మనదేనని, అదే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో 14 పార్లమెంట్ స్థానాల్లో ఘన విజయం సాధించి రాహుల్‌గాంధీని ప్రధాని చేసే విధంగా తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, విజయభాయ్, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన సీఐ రాయల వెంకటేశ్వర్లు

చుంచుపల్లి, మార్చి 2 - (ప్రభాతవార్త):



చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శనివారం రాయల వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. భద్రాచలంలో సీఐగా పనిచేస్తున్న రాయల వెంకటేశ్వర్లును నియమించారు. ఈ మేరకు ఆయన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి పుష్పగుచ్చాన్ని అందించి తన జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు.




# సీసీ రోడ్డుకు శంకుస్థాపన



మధిరరూరల్, మార్చి 2, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని అల్లీనగరం గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సూర్యదేవర హన్మంతరావు, నాయకులు దారా బాలరాజు, రవి, నిడమానూరి వంశీకృష్ణ, చిలివేరు బుచ్చిరామయ్య, నర్సింహారావు, రామారావు, పంచాయతీ కార్యదర్శి స్వాతి పాల్గొన్నారు.

## లాపరోస్కోపి ద్వారా రెండు ఆపరేషన్లు విజయవంతం



మధిరరూరల్, మార్చి 2, (ప్రభాతవార్త):

మధిరలోని కేవీఆర్ హాస్పిటల్ నందు లాపరోస్కోపి పద్ధతి ద్వారా ఒకేసారి రెండు ఆపరేషన్లు విజయవంతమైనట్లు వైద్యులు డాక్టర్ కోట రాంబాబు తెలిపారు. లాపరోస్కోపి అనగా శరీరంమీద కోత లేకుండా ఒక కుట్టు పడే అంత చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్లు చేయటం జరిగిందని, పెద్ద పట్టణాలకే పరిమితమైన ఈ విధానం మధిరలో కూడా చాలాకాలం నుంచి చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన విధానం ద్వారా ఒక ఆపరేషన్ చేయడం మాత్రమే జరుగుతుందని కానీ కేవీఆర్ హాస్పిటల్‌లో రెండు ఆపరేషన్లు ఒకేసారి నిర్వహించి వివిధరకాల( గాల్‌బ్లాడర్‌లో రాళ్లు, గర్భసంచికి గడ్డలు)జబ్బులతో ఇబ్బందిపడుతున్న స్త్రీకి ఉపశమనం కల్పించటం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ కోత ద్వారా చేయాలంటే చాతిభాగం నుంచి పొట్ట క్రింద భాగం వరకు పెద్దగా కట్ చేయవల్సి వచ్చేదని అలాంటిది కేవలం చిన్న చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం వల్ల పైకి అసలు ఆపరేషన్ జరిగిందా లేదా అనేది కూడా కన్పించదని తెలిపారు. దాదాపు మూడుగంటలు ఈ ఆపరేషన్‌కు సమయం పట్టిందని తెలిపారు. ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ రాంబాబు, వైద్యసిబ్బందిని రోగి బంధువులు అభినందించారు.

## ఘనంగా రంగా హన్మంతరావు జన్మదిన వేడుకలు

మధిరరూరల్, మార్చి 2, (ప్రభాతవార్త):



మధిర మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగా హన్మంతరావు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మపౌండేషన్ ఛైర్పర్సన్ మల్లు నందిని పాల్గొని హన్మంతరావుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మునిసిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, నాయకులు దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి

కొత్తగూడెం క్రైం, మార్చి 2 - ప్రభాతవార్త:



ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జయంతి వేడుకలను నిర్వహించారు. దుద్దిల్ల శ్రీపాదరావు సౌమ్య మనస్తత్వం కలిగిన వ్యక్తి అని, ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎంటీవో సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ రవి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అసెంబ్లీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి





కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 2 - ప్రభాతవార్త:

మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలు జిల్లా ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో డీఆర్వో రవీంద్రనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. శ్రీపాదరావు 1935 సంవత్సరంలో మార్చి 2న ధన్వాడ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించారని, ప్రాథమిక విద్యను ధనవాడ గ్రామంలో పూర్తి చేసి పదవ తరగతి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తి చేశారని అన్నారు. ఇంటర్, డిగ్రీ, హైదరాబాద్‌లో పూర్తి చేశారని, ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం చేశారని, ఆ తర్వాత నాగపూర్‌లో ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టారన్నారు. తండ్రి మరణానంతరం సొంత ఊరికి వచ్చిన శ్రీపాదరావు వ్యవసాయమే వృత్తిగా చేసుకొని గ్రామంలో ఉన్నారని, నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాదరావు రెండుసార్లు సర్పంచ్‌గా, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. అన్ని పార్టీల మద్దతుతో అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలనాధికారి గన్యా, సహకార అధికారి ఖుర్షీద్, వ్యవసాయ అధికారి బాబూరావు, వెనుకబడిన తరగతుల అధికారి ఇందిరా, డీసీహెచ్ అధికారి రవిబాబు, యువజన క్రీడల అధికారి పరంధామయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి



కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని జెడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మూడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ఆనాడు అన్ని పార్టీల మద్దతులో అసెంబ్లీ స్పీకర్ పదవిని అధిష్టించారని, ఆ పదవికి వన్నె తెచ్చారనియు, ఎంతోమంది ప్రముఖులు రాజకీయ విశ్లేషకులతో ప్రశంసలు పొందారని కొనియాడారు. వారికి వివాహ వ్యవస్థపనైన చాలా గౌరవం ఉండేదని, దానిని గౌరవించే విధంగా దాదాపు 100 షష్టిపూర్తి కార్యక్రమాలకు హాజరయ్యారని అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారని, ప్రజలందరి మన్ననలను పొందిన ఆయన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్‌రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

పాల్వంచ అర్బన్, మార్చి 2 - ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రాచలం రోడ్ లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా భూమిపూజ చేయనున్నట్లు ఆలిండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నాయకులు తెలిపారు. . తమ సంఘం పోరాటం, కృషి వల్ల ప్రభుత్వం లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో 1 ఎకరం భూమిని కేటాయించి భవన నిర్మాణాన్ని మంజూరైందన్నారు.

## జూలూరుపాడులో పల్స్‌పోలియో ర్యాలీ



జూలూరుపాడు, మార్చి 2 - ప్రభాతవార్త:

మండల కేంద్రమైన జూలూరుపాడులో శనివారం పల్స్ పోలియో ర్యాలీ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజు మాట్లాడుతూ... ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో జీరో నుంచి ఐదు సంవత్సరాలు కలిగిన పిల్లలకు ప్రతీ ఒక్కరూ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ముందు రోజు పోలియో చుకనకలు వేయించుకున్న అదనపు డోసుగా మరలా వేయించుకోవచ్చని అన్నారు. మండలంలో మొత్తం 2776 మంది పిల్లలకు లక్ష్యంతో 26 బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూడో తేదీన బూత్‌ల వద్ద చుక్కలు వేయడం జరుగుతుందని, 4,5 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయని పిల్లలకు చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, సుభద్ర, రాధిక, రత్నకుమార్, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు...



చండ్రుగొండ, మార్చి 2 - ప్రభాతవార్త:

నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అమూల్యమైనవని చండ్రుగొండ పీహెచ్‌సీ వైద్యులు తనూజ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వైద్య సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొత్తం 24 బూత్‌లు, రెండు రూట్‌లు, ఒక ట్రాన్సిస్ట్ టీమ్, ఒక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు తమ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.

## బ్యాంకు అధికారులు రైతులపై ఒత్తిడిని నిలిపివేయాలి: కాసాని ఐలయ్య



జూలూరుపాడు, మార్చి 2 - ప్రభాతవార్త:

రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న బ్యాంకు అధికారులు తక్షణమే రెన్యువల్ పేరుతో రైతుల్ని ఒత్తిడి చేస్తున్న అధికారులు బ్యాంకు అధికారుల ఒత్తిడి నిలిపివేయాలని, లేని పక్షంలో ప్రతిఘటన తప్పదని సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య అన్నారు. మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బ్యాంకు అధికారులు రెన్యువల్స్ పేరుతో, రెన్యువల్ చేసుకోపోతే జప్తులు చేస్తాం అనే పేరుతో రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తా ఉన్నారని, బ్యాంకు అధికారులు ఒత్తిడి చేసి మరీ రుణాలను రెనునయవల్ చేస్తారని అన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాసా నరేష్, ఈశ్వర్, శ్రీను, గడిదేవి కనకరత్నం, రాచపల్లి కోటేశ్వరరావు, తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 31వ ఫస్ట్ ఎయిడ్, ఫైర్‌ఫైటింగ్ శిక్షణా తరగతులు ముగింపు

కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:

సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బందికి నిర్వహిస్తున్న 31వ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా జీఎం (సెక్యూరిటీ) బీఆర్ దీక్షితులు పాల్గొని మాట్లాడారు. సంస్థలోని ప్రతీ ఒక్కరికీ శిక్షణ అవసరం అని, సెక్యూరిటీ సిబ్బంది అందరికీ రిఫ్రెషర్, ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్, ఇంటిలిజెన్స్, ఆన్ ఆర్మ్‌డ్ కరుణుబాట్, ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌వో జాకీర్ హుస్సేన్, సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.




## మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి



కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, సీనియర్ శాసనసభ్యుడు దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మందిని ప్రాంతాన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, మందిని ప్రాంతాన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి మాట్లాడుతూ... దుద్దిళ్ల శ్రీపాదరావు మూడుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్‌గా ఎన్నుకోవడం జరిగిందని, ఆయన స్పీకర్ పదవికి వన్నె తెచ్చే విధంగా పదవి బాధ్యతలు స్వీకరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ డీఈఈ, మున్సిపల్ మేనేజర్, ఎంఏఈ, కార్యాలయ ఇన్‌డోర్, అవుట్‌డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించాలి

### - ఎమ్మెల్యేలను కలిసిన క్రీడాసంఘాల ప్రతినిధులు



కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 2 - ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహీధర్ ఆధ్వర్యంలో క్రీడా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వ ఉదోనయగాల్లో 2018 అప్పటి తెలంగాణ గవర్నమెంట్ విడుదల చేసిన జీవో నంబర్ 5 ప్రకారం ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆదేశించారు. తర్వాత జరిగిన నియామకాల్లో ఫారెస్టు, పంచాయతీరాజ్ లాంటి కొన్ని ఉద్యోగాల్లో క్రీడాకారులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, కాన్నీ కొన్ని ప్రభుత్వ, సింగరేణి లాంటి సంస్థలు విస్మరించాయని, దీనివల్ల క్రీడాకారులు నేయామకాల్లో చాలా నష్టం వాటిల్లుతుందని



మహీధర్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ అంశంపై చీఫ్ సెక్రటరీ, సింగరేణి సీఎండీలతో మాట్లాడతానని, క్రీడాకారులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎండీ బాబ్జీ, క్రీడా సంఘాల ప్రతినిధులు మల్లికార్జున్, నరేష్, ప్రవీణ్, శ్రీధర్, గుమలాపురం సత్యనారాయణ, కాశీహుస్సేన్, ఇనిగాల మొగిలి, బరిగెల భూపేష్‌లు పాల్గొన్నారు.

## సివిల్ సమస్యలు, వసతులపై వినతి



కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:
రుద్రంపూర్, రామవరం ఫిల్టర్‌బెడ్‌లలో సివిల్ సమస్యలు, వసతుల కల్పనపై ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో సివిల్ ఏజీఎం రామకృష్ణను కోరారు. ఈ మేరకు మెమోరాండం అందించారు. పంప్ ఆపరేటర్లు, వాల్వ్ ఆపరేటర్ల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో శనిగరపు కుమారసేత్యామి, అచ్యుతరామయ్య, అమృతలాల్, లెనిన్‌బాబు, ఐ.శ్రీను, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే రైతుబంధు నగదు ఖాతాల్లో జమచేయాలి



ములకలపల్లి, మార్చి 2 ప్రభాతవార్త :
ప్రభుత్వం రైతుల ఖాతాల్లో తక్షణమే రైతుబంధు నగదు ఎకరానికి రూ.15వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. శనివారం ములకలపల్లి సీపీఎం కార్యాలయంలో గౌరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కనకయ్య మాట్లాడారు. యాసంగి పంటలకు 24 కరెంటు, ఎండతీవ్రతకు సాగునీరు అందక పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగుమందులు సబ్సిడీపై రైతులకు అందించాలని, తాగునీటి సౌకర్యం గిరిజన గ్రామాలకు కల్పించాలని, ఉపాధికూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకూలీ రూ.600 ఇవ్వాలని, ఉపాధికూలీలకు 15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పొడియం వెంకటేశ్వర్లు, రావుజా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకకు వేలం



ములకలపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఆనందపురం గ్రామంలో అక్రమ ఇసుకకు శనివారం వేలంపాట తహశీల్దార్ పుల్లారావు నిర్వహించారు. ఈ వేలంలో పాటదారులు పోటీపడగా వడ్డే హనుమంతరావు రూ.30,928కు వేలంలో అక్రమ ఇసుక నిల్వలను దక్కించుకున్నారు. పాటదారునికి అనుమతి పత్రాన్ని తహశీల్దార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో సెలవులు ఇవ్వాలి

పాల్వంచ అర్బన్, మార్చి 2 -ప్రభాతవార్త:
అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. పాల్వంచ సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చిన విధంగానే మార్చి 12 నుంచి ఒక్కపూట బడి అమలు చేయాలని, టీచర్లు, హెల్పర్లకు ఒకేసారి మే నెల అంతా సెలవులు ఇవ్వాలని, మే నెల అంతా కోవిడ్ కాలంలో ఎలా అయితే టేక్ హోమ్ రేషన్ ఇచ్చారో అలానే ఇప్పుడు కూడా జరగాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్య, దొడ్డ రవికుమార్, కే.సత్య, అచ్చమ్మ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసానిలో నేచర్ క్యాంపు



పాల్వంచ రూరల్, మార్చి 2 - ప్రభాతవార్త:
నేషనల్ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో కిన్నెరసాని వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు మూడు రోజుల పాటు నేచర్ క్యాంపు ఏర్పాటు చేశారు. కిన్నెరసాని పరిసర ప్రాంతాలైన యానంబైలు, పునుకుల, పుల్లాయిగూడెం, పాల్వంచ, కొమ్ముగూడెం, కరకవాగు ఉన్నత పాఠశాలల విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. వారికి జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్ నేచర్ క్యాంపును సందర్శించారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన ఎంతో అవసరమని, అడవుల సంరక్షణ కేవలం అటవీశాఖ సిబ్బందికే కాకుండా ప్రజలకు కూడా బాధ్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైల్డ్‌లైఫ్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, అశ్వారావుపేట ఎఫ్ఆర్‌వో కరుణాకర్ చారి, జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్ కో ఆర్డినేటర్, డీఎస్‌వో చలపతిరాజు, ఎన్‌జీసీ రాష్ట్ర ప్రతినిధి రాజశేఖర్, అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్లెల రవిచంద్రపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు



పాల్వంచ అర్బన్, మార్చి 2 - ప్రభాతవార్త:
పాల్వంచ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లెల రవిచంద్ర జోలికి వస్తే సహించేది లేదని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పదిమందికి ఉపయోగపడే ప్రజా నాయకుడు మల్లెల రవిచంద్రపై కావాలని కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులు కుట్ర పూరితంగా పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే దురుద్దేశంతో అతనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సర్వే నంబర్ 805లోని భూమిని చట్టపరమైన అన్ని హక్కులు రవిచంద్రకు ఉన్నాయని, అందుకే ఆయన విక్రయించారని, భూమికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు తీసుకొని ప్రజాక్షేత్రంలో బహిరంగ చర్చకు వచ్చేందుకు అతను సిద్ధంగా ఉన్నాడని, అతనిపై ఆరోపణలు చేస్తున్న వారు అఖిలపక్ష రాజకీయ నాయకులతో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసుకొని చర్చకు రావాలని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేతంశెట్టి విజయ్, తేజావత్ సాధు నాయక్, బండి వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, రాజశేఖర్, భూక్యా బాలకృష్ణ, సీత, ఇమ్రాన్, పాషా, బాలస్వామి, బొల్లేపోగు రవి, నంబూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## న ప్రతీ ఆడబిడ్డ భరతమాత కాదా…"

కొత్తగూడెం అర్బన్, మార్చి 2 - ప్రభాతవార్త:




పొద్దుగాల లేచిన కాడనుంచి భారత్ మాతాకీ జై… భారత్ మాతాకీ జై అంటారు… ఈ భరతావనిలో పుట్టిన ప్రతీ ఆడబిడ్డ భరతమాత కాదా అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏలుబడిలో మహిళకు రక్షణ కరువైందని, ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో, సన్యాసులు, కాషాయ పాలనలోనే మహిళలపై అత్యధికంగా లైంగిక దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఎస్సీ,ఎస్టీ గిరిజన మైనార్టీ మహిళపైన జరుగుతున్నటువంటి దాడులు, మహిళలపై లైంగిక దాడులు సామూహిక అత్యాచారాలు కుల బహిష్కరణలకు బీజేపీ ప్రభుత్వం మద్దతు తెలుపుతోందని అన్నారు. ఈ సమావేశంలో శ్రీలక్ష్మీ, రాజేశ్వరి, ఈరమ్మ, ఎల్లమ్మ, జమున తదితరులు పాల్గొన్నారు.




## రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ కృషి చేస్తుంది - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ అర్బన్, మార్చి 2 - ప్రభాతవార్త:
రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార మార్కెట్ కమిటీ (డీసీఎంఎస్ చైర్మన్) కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని సొసైటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. పాలక వర్గ సభ్యులు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. రబీ సీజన్‌లో ఆరు కొనుగోలు కేంద్రాల్లో వెయ్యి మంది రైతుల నుంచి ఆరు వేల టన్నుల ధాన్యం కొనడానికి ప్రణాళిక తయారు చేస్తుందన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలపై వడ్డీలు చెల్లించి 31.3.2024 లోపు రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, బర్ల వెంకటరమణ, సీతవో లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో శ్రీపాదరావు జయంతి



పాల్వంచ అర్బన్, మార్చి 2 - ప్రభాతవార్త:
పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల ఇంచార్జ్ సీఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేటీపీఎస్ 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో దివంగత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు సత్యనారాయణ, కృష్ణ, మోక్షవీర్, రామారావు, చంద్రయ్య, భాగం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

చండ్రుగొండ, మార్చి 2 - ప్రభాతవార్త:
మండలంలోని బెండాలపాడు శివారు కనకగిరి గుట్టలపై జరగనున్న శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను ఎస్సై మాచినేని రవి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ… ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి శ్రద్దలతో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 152 కేజీల గంజాయి పట్టివేత

పాల్వంచ క్రైం, మార్చి 2 -ప్రభాతవార్త:
పాల్వంచ ఇందిరానగర్ కాలనీ జీసీసీ గోదాం సమీపంలో చింతూరు నుంచి హైదరాబాద్‌కు అప్పీ ఆటోలో తరలిస్తున్న 38 లక్షల విలువైన 152 కేజీల నిషేధిత ఎండు గంజాయిని పాల్వంచ పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించిన పోలీసులు తరలిసునతన్న ముగ్గురు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

# జిల్లా కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలి

**- హైకోర్టు జడ్జిలను సన్మానించిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, మార్చి 2 – ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టును ఏర్పాటు చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. దమ్మపేటలో జూనియర్ సివిల్ జుడీషియల్ కోర్టు ప్రారంభోత్సవానికి వెళ్తున్న క్రమంలో సింగరేణి బంగ్లోస్ గెస్ట్ హౌస్‌లో స్టే అయిన హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, ఖాజా శరత్, ఐవీ వేణుగోపాల్‌లను శనివారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సన్మానించారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలని,



పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారని, వారి న్యాయపరమైన సమస్యల కోసం వరంగల్ వెళ్లాల్సి వస్తుందని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని కొత్తగూడెం కేంద్రంగా లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. తన ప్రతిపాదనకు జడ్జిలు సానుకులంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.



## పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి: డీఈవో

పాల్వంచ అర్బన్, మార్చి 2 – ప్రభాతవార్త: ఈనెల 18వ తేదీన నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి ఆదేశించారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం ఉన్నత పాఠశాలలో ఆయన శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేస్తున్న బోధన ప్రక్రియలను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు చిలుకూరి వెంకటేశ్వరస్వామి ఆశీర్వచనాలతో దాతలు అందజేస్తున్న పెన్నులు, పెన్సిళ్ళు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, సెక్టోరియల్ అధికారి సైదులు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన డిఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 ః మణుగూరు మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను శనివారం మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలతోపాటు ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 5న సింగరేణి మహిళలకు క్రీడా పోటీలు

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 5న సింగరేణి మహిళలు, యువతులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల 5న భద్రాద్రి స్టేడియం పీవీ కాలనీ నందు మహిళలకు సింగరేణి కుటుంబాల మహిళలు, యువతులకు టగ్‌ఆఫ్‌వార్, బాల్‌త్రో, బాల్ ఇన్ బాస్కెట్, బాంబ్ ఇన్ సిటీ వంటి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొత్తగూడెంలో ఫ్యామిలీ కోర్టు, ఎస్సీ,ఎస్టీ కోర్టు, లేబర్ కోర్టు ఏర్పాటు చేయాలి



**- హైకోర్టు జడ్జి వేణుగోపాల్‌ను కోరిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు**

కొత్తగూడెం లీగల్, మార్చి 2 – ప్రభాతవార్త: కొత్తగూడెంలో ఫ్యామిలీ కోర్టు, ఎస్సీ,ఎస్టీ కోర్టు, లేబర్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తి ఐవీ వేణుగోపాల్‌కి బార్ అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం కోర్టుల తనిఖీ నిమిత్తం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, యుగంధర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి బార్ అసోసియేషన్ హాల్‌కు ఆహ్వానించి వినతి పత్రం అందజేశారు. కోర్టు ప్రాంగణంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఎనిమిది కోర్టుల్లో తీవ్రమైన సిబ్బంది కొరత ఉందని, ఈ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం 2017లో కొత్తగూడెం కోర్టుకు మంజూరు చేసి ఖర్చు కాకుండా ఉన్న రూ.60 లక్షలను పునరుద్ధరించి పైన తెల్పిన ఎస్సీ,ఎస్టీ కోర్టు, ఫ్యామిలీ కోర్టు నిర్వహణ కోసం తాత్కాలికంగా నిర్మాణాలకు వినియోగించాలని కోరారు. ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు ప్రభుత్వ న్యాయవాదిని నియమించాలని, పది ఎకరాల స్థలంలో నూతన కోర్టు భవనాలు నిర్మించాలని, మొదటి అదనపు జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టును జిల్లా కోర్టు ప్రధాన భవంతి ప్రాంగణంలోకి మారాచలని కోరారు. ఏజెన్సీ కోర్టులకు రెగ్యులర్ జుడీషియల్ ఆఫీసర్ల నియమించాలని, ఏజెంట్‌లు గవర్నమెంట్ (జిల్లా కలెక్టర్) కోర్టు, స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ (మొబైల్ కోర్టు) పని తీరుపై ఎప్పటికప్పుడు హైకోర్టు పర్యవేక్షణ చేయాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## ఉన్నత విలువలకు ప్రతిరూపం మాజీ స్పీకర్ శ్రీపాదరావు

**- సింగరేణి భవన్‌లో నివాళులర్పించిన సీఎండీ బలరాం**

కొత్తగూడెం, మార్చి 2 – ప్రభాతవార్త: ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు నిలుసానతరని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో




శనివారం ఉదయం జరిగిన శ్రీపాదరావు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఈడీ కోల్‌మూమెంట్ జే.ఆల్విన్, జీఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్, జీఎం మార్కెటింగ్ దేవేందర్‌లు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం

**పొంగులేటికి కృతజ్ఞతలు**

ప్రభాతవార్త ఖమ్మం



మానవాత్వాన్ని చాటుకొని ఆపదలో ఆదుకున్న ఆపద్బా ఒదావుడు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఔదార్యానికి స్పందనకు వందనం లభించింది. ఇటీవల తన అధికార పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం సమీపంలో ప్రజాపాలన సభ ముగించుకుని ఖమ్మం వస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సమయస్ఫూర్తితో వ్యవ హారించి గాయపడిన వ్యక్తికి ఔదారా న్యని చాటుకున్నారు.అప్పట్లో ఖమ్మం లోని తన కిమ్స్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యానికి చొరవ తీసుకున్నారు. బాధితులు కుటుంబం కోలుకున్న అనంతరం శనివారం ఖమ్మంలోని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తన పట్ల చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

## పూర్వపు స్పీకర్‌కు ఘననివాళి

రఘునాథపాలెం, మార్చి 2, ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వపు స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జయంతిని పురస్కరించుకొని శనివారం రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.స్పీకర్ హోదాలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గౌరి, జెడ్పిటిసి ప్రియాంక,ఎంపిడివో రవికుమార్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, మండలంలోని ఎంపిటిసిలు కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి విస్తృత పర్యటన

**వైరా,సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఖరారు**

ఖమ్మం, మార్చి2, ప్రభాతవార్త ప్రతినిధి:- ఉమ్మడి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ఆదివారం వైరా,సత్తుపల్లి నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించనునా న్నరు.ఉదయం 10గంటలకు వేంసూరు మండలం వెంకటాపురంలోని అంకమ్మతల్లి దేవాలయంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు శుభకార్యక్రమాలకు హాజరై వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించనున్నారు.మధ్యాహ్నం 1గంటకు తల్లాడ మండలంలో జరిగే వివిధ శుభకార్య క్రమాలు,ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు.సాయంత్రం 4గంటలకు వైరాలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యక్రమాలు గురించి చర్చించనున్నారు.సాయంత్రం 6గంటలకు కల్లూరు మండలంలో జరిగే వివిధ శుభ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రసాద్‌రెడ్డి విస్తృత పర్యటన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# మహనీయులే మనకు ఆదర్శం

**-అదనపు కలెక్టర్**

**డి.మదుసూదన్ నాయక్**





**ఖమ్మం ప్రభాతవార్త:**
మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని అదనపు కలెక్టర డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, నూతన కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. దుద్దిల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఉపాధికల్పన అధికారి కె.శ్రీరామ్, దుద్దిళ్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని చదివి వినపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన దన్వాడలో పుట్టి శాసన సభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయ వాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజ ల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్ప ంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాదరావు అని అన్నారు.




## మహా ప్రదర్శన బహిరంగసభను జయప్రదం చేయండి

**ఐఎఫ్‌టియు ఖమ్మంజిల్లా కార్యదర్శి**

**జి.రామయ్య**

**కార్పొరేషన్, మార్చి2, ప్రభాతవార్త:**
ఈనెల 3,4,5 తేదిల్లో జరిగే సిపిఐఎంఎల్ ప్రజాపంథ మాస్‌లైన్ జాతీయ మహాసభలు జయ ప్రదంచేయాలని కోరుతూ ఈ రోజు ఖమ్మం బైపాస్‌రోడ్‌లో మార్పులు హమాలీలతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు ఖమ మ్మంజిల్లా కార్యదర్శి జి.రామయ్య మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా ప్రజాపంథా రాజకీయాలవెలుగులో కార్మికులు కర్షకుల హక్కుల పరిరక్షణకై కార్మికుల వేతనాల పెంపుపై ఉద్యమాలు నిర్వహించాల్సి న అవసరం ఎంతో ఉందని దానిలో భాగంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా జాతీయ స్థాయిలో ఏర్పాటు జరగటం శుభపరిణామని మూడు విప్లవ పార్టీల కలయిక కార్మిక వర్గానికి శుభపరిణామని రాబోయే రోజుల్లో కార్మిక పక్షాన అనేక ఆందోళన ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద ్యమిస్తామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాల్సి న పాలక ప్రభుత్వాలు మొండిగా వివరిస్తున్నాయని కార్మిక హక్కులు కాలరాస్తూ ఉన్నాయని అన్నారు. కార్మిక కుల పరిరక్షణకై జీతాల పెరుగుదలకు ప్రజా సమస్యల పరిష్కారానికై రాబోయే రోజుల్లో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ కార్మిక సంఘం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. నేడు ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభలో కార్మిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఖమ్మంలో పల్స్‌పోలియో ర్యాలీ




**నేడు,రేపు పల్స్‌పోలియో కార్యక్రమాలు**

**ప్రారంభించిన డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుబ్బారావు**

**ఖమ్మం, మార్చి2, ప్రభాతవార్త:**
జిల్లాలో పల్స్ పోలియో ఇమ్యూనైసేషన్ కార్యక్రమం జరుపుటకు తగిన ప్రణాళికలను తయారు చేసి అమలుపరుస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.వి.సుబ్బారావు తెలిపారు. అని ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల అన్ని గ్రామాలను కలిపి ప్రణాళిక రూపొందించి తద్వారా జిల్లా ప్రణాళికను తయారు చేసి అమలు చేసి 0-5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు అందిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో బూత్ ఏర్పాటు చేసి పిల్లలు మిస్‌కాకుండా 100శాతం పోలియో చుక్కలు వేస్తామని అన్నారు. 3న బూత్ యాక్టివిటి, 4న గృహసందర్శన కార్యక్రమం ద్వారా పిల్లలందరికి పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లలు 1,30,747 మంది ఉన్నారని, గృహాలు 4,28,544 ఉన్నాయని వీరి కోసం 950 పోలియో బూత్‌లు, మొబైల్ టిమ్స్, 30 ట్రాన్సిస్ట్ పాయింట్స్ 30ఏర్పాటు చేశామని వీటిలో తగిన సిబ్బందిని నియమించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించుటకు 95 రూట్ సూపర్‌వైజర్స్‌ను ఏర్పాటు చేసి బూత్ యాక్టివిటి మరియు గృహ సందర్శన ద్వారా పిల్లలందరికి వేసే విధంగా తగు సూచనలను ఇచ్చామని చెప్పారు. శనివారం పల్స్ పోలియో కార్యక్రమంలో బాగంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.వి.సుబ్బారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వివిధ ట్రైనింగ్ స్కూల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం భారీ ర్యాలీ స్థానిక ప్రభుత్వాసుపత్రి చేరుకున్న వెంటనే అక్కడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అందరూ 5సంవత్సరాల్లోపు పిల్లల్ని మిస్ కాకుండా అందరికి పోలియో చుక్కలు వేసే విధంగా కృషి చేయాలని అలాగే కేటాయించిన సిబ్బంది అందరూ విధుల్లో పాల్గొని వారందరూ ప్రతి 5 సంవత్సరాల పిల్లలందరికి రెండు చుక్కలు వేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాది నిరోదక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల, ఐఎంఎ ప్రెసిడెంట్ డా.నారాయణరావు, డెమో కాశీనాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**ఐఎంఏ డిజిజేస్ అధ్యక్షులు,సిఇఓ ప్రొ.ముత్యాల రామయ్య**

**ఖమ్మం ప్రభాతవార్త:**
అరుదైన వ్యాదులపై అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసిజేస్ అధ్యక్షులు,సిఇఓ ప్రొ.ముత్యాల రామయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఇండియన్ మెడికల్ ఆసోసియేషన్ హాల్‌లో అరుదైన వ్యాదులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉదయం9.30 గంటల నుండి మధ్యాహ్నం1.30 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, జౌళిశాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, వైద్యాదికారులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈసదస్సులో పాల్గొని, నిపుణులతో అరుదైన వ్యాదులపై ఆలోచనలు పంచుకోవడానికి, వనరులు, సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లబిస్తుందని ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ.ముత్యాల రామయ్య అన్నారు.




## టిఎస్‌పిఎస్సీ గ్రూప్-I ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**విద్యావిభాగం, మార్చి2, ప్రభాతవార్త:**
ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబీసి డిగ్రి పాసైన అభ్యర్ధులు ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్ధులు ఈ నెల 3నుండి 7వ తేది వరకు నేరుగా బిసి స్టడీ సర్కిల్ బైపాస్‌రోడ్ ఖమ్మం కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని ఈ ఉచిత శిక్షణ తేది.11.03.2024 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండాలని టెన్త్, ఇంటర్, డిగ్రీ క్యాస్ట్ ఇన్కమ్, ఆధార్, ప్రిలిమ్స్ అప్లికేషన్‌ఫామ్, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఎంపిక విధానం రిజర్వేసన్ మరియు డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కులు ఆధారంగా ఉంటుంది. మరిన్ని వివరాలకు 08742.227427, 9573859598, 9441931359 సంప్రదించగలరు.

## మహాసభల జయప్రదానికి రెడ్‌షర్ట్ కవాత్

**- బిజేపి,ఆర్ఎస్ఎస్ శక్తులను అడ్డుకోవాలి**

**- పిసిసి సిపిఐ ఎంఎల్ జాతీయ కార్యదర్శి సుభాషిదేవ్**



**కార్పొరేషన్, మార్చి 2, ప్రభాతవార్త:**
సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా యూనిటి మహాసభల జయప్రదానికై అరుణోదయ కళాకారులు విద్యార్ధి యువజన సంఘాల వాలంటీర్స్ ఖమ్మంనగరంలో రెడ్‌కవాతు నిర్వహించారు. ఈ రెడ్ కావాలను పిసిసి ఎంఎల్ కార్యదర్శి సుభాషిదేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ యూనిటీ మహాసభలు ఉపయోగపడతాయని ఈ మహాసభల నుండి దేశంలో విప్లవోద్యమాన్ని ఐక్యం చేయడం కోసం కృషిని కొనసాగిస్తామని బిజేపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకు బలమైన విప్లవోద్యమం అవసరమని అయన అన్నారు. మహాసభలతో ఖమ ్మ ంగడ్డ అతిథ్యం ఇవ్వటం ఎంతో ఆనందమని ఆయన అన్నారు. దేశంలో పెట్టుబడి దారి సమాజం భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారి సమాజంగా మారిందని అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారి సమాజంతో కార్మిక వర్గాన్ని ఆర్గనైజ్ చేసి నిర్మాణాత్మక పోరాటం చేసి వర్గ పోరాటాలు నిర్మించాల్సి న కర్తవ్యాన్ని కమ్యూనిస్టులు స్వీకరించాలని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విప్లవకరమైన మార్పులని కమ్యూనిస్టు పార్టీలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచన చేశారు. ఆదివారం జరగనున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున జయపద్రం చేయాలని కోరారు. ఈ రెడ్‌కవత్ సరిత క్లినిక్, బస్‌డిపో, మయూరి సెంటర్, వైరా రోడ్ మీదుగా గట్టయ ్య సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, రాయల చంద్రశేఖర్, పుల్లయ్య, ఆశోక్ శిరోమణి, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, గడ్డం లక్ష్మయ్య, అంజి, ఝాన్సీ మంగతాయ్ కెవిస్ ప్రదీప్ రామకృష్ణ, ఆజాద్, శోభ, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారులు డపు వాయిద్యాలతో మార్మోగించారు. గిరిజన నృత్యాలు చేస్తూ కవాతులు పాల్గొన్నారు.




# రిజర్వ్ ఫారెస్ట్‌లో ముమ్మరంగా ఉపాధిహామీ పనులు

అశ్వాపురం,మార్చి02,ప్రభాతవార్త.

అశ్వాపురం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నెల్లిపాక బీట్ బి బ్లాక్‌లో తుమ్మలచెరువు బీట్ కంపార్ట్‌మెంట్ 206లో ముమ్మరంగా ఉపాధిహామీ పనులు కొనసాగుతున్నాయి. శనివారం తుమ్మలచెరువు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ మొండికుంట ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సర్శిక భాస్కర్ ఆధ్వర్యంలో మందలాదిమంది ఉపాధి కూలీలు 5అడుగుల పొడవు మీటరు లోతు మీటరు వెడల్పుతో నీటి గుంతలను తవ్వారు.ఈ పనులు నెలరోజులు కొనసాగుతాయని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతమంతా నీటిగుంతలు తవ్విస్తామని అడవులను



సంరక్షించేందుకు వర్షపు నీటిని ఇంకింపజేసేందుకు నీటిగుంతలు తవ్వుతున్నట్లు వారు తెలిపారు.

## మహాశివరాత్రి మహోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :




మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుణి దేవస్థానం నందు ఈ నెల 7 నుండి 9 వరకు మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమం ప్రచార పోస్టర్, కరపత్రాలు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :




మణుగూరు మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీడీపీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాజెక్టు కన్వీనర్ శ్యామలరాణి, హేమలత, గద్దల శ్రీనివాసరావు, నర్సింహారావు, సత్రపల్లి సాంబశివరావు, సావిత్రి, సుగుణ, సురంజన, లక్ష్మీ, యశోధ, సీతాలు, విజయలక్ష్మీ, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

## హోలీ ఫ్యామిలీలో సైన్స్ ఎగ్జిబిషన్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :

మణుగూరు మండలం పీవీ కాలనీలోని హోలీ ఫ్యామిలీ హైస్కూల్ నందు శనివారం సైన్స్ ఎగ్జిభిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫాదర్ జేసురాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకత, సైన్ పరిజ్ఞానం వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జెస్సీ, ప్రిన్సిపాల్ కృపా, లిజీ, రఘు, సోలం శ్రీను, అనిత, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బీటీపీఎస్‌లో మహిళ ఉద్యోగులకు క్రీడా పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకల్లో భాగంగా బీటీపీఎస్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం మహిళ ఉద్యోగులకు క్రీడా, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను చీఫ్ ఇంజినీర్ బి.బిచ్చన్న ప్రారంభించారు. ఎస్ఈలు పార్వతి, శ్రీనివాసరావు, రమేష్‌బాబు, సూర్యనారాయణ, రమణమూర్తి, డీవై సీసీఏ శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తి నర్సింహారావు, ఎస్వీ సత్యనారాయణ, భీమ్యా, సుగుణాకర్‌రావు, సాయి ప్రకాష్, గోపి, అనిల్, నాగేశ్వరరావు, నారాయణ, రమేష్, లక్ష్మీప్రియ, రజినీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు కలిసి ఓబీ కార్మికుల జీతాల పెంపు డిమాండ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియాలోని ఓబీ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :



ఈనెల 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. 0-5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు ఇప్పించాలని డాక్టర్ నిశాంత్‌రావు అన్నారు. సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు డిఎస్పీని కలిసిన హోటల్ అండ్ లాడ్జి అసోసియేషన్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :



మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డిని, సీఐ సతీష్‌కుమార్‌లను శనివారం మణుగూరు హోటల్ అండ్ లాడ్జి అసోషియేషన్ నాయకులు కలిశారు. ఇటీవల నూతనంగా మణుగూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడ్డిని, సీఐ సతీష్‌కుమార్‌లను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కం లక్ష్మీనారాయణ, సామా వెంకట్‌రెడ్డి, వందనపు శ్రీనివాసరావు, శీలం వీరహనుమాన్, వీరన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ చీరలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :



మణుగూరు మండలం సమితి సింగారం రైల్వేగేట్ జంగాల గుంపులో దానధర్మ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో శనివారం చీరలు పంపిణీ చేశారు. అనంతరం భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 25 మంది ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ చెక్కులు అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ మహర్దశ!-అధునాతన హంగులతో కాంప్లెక్స్

**-ఒకప్పుడు మొండామార్కెట్‌తో ఇల్లెందు మార్కెట్ పోటీ**
**-బ్రిటీష్ హయాంలో నిర్మాణం..**
**-పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కోరం కృషి**

ఇల్లెందు, ప్రభాతవార్త: ఒకప్పుడు..ఇది ఆశామాషీ మార్కెట్ కాదు. గుండు పిన్నునుండి అన్ని వస్తువులు లభించేవి. అడవి ఉత్పత్తులకు నిలయం. రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్‌గా చరిత్రగాంచింది. సింగరేణి కార్మికుల కోసం నాడు బ్రిటీష్ పాలకులు మార్కెట్ నిర్మాణం కోసం పునాది వేశారు. అదే తరహాలో అభివృద్ది చేశారు. వంద గదుల కాంప్లెక్స్‌తో కలకలలాడింది. వేలాది కుటుంబాలకు ఉపాధి లభించింది. వలస పాలకులతో మార్కెట్ కుంటు పడింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషితో మార్కెట్ నిర్మాణానికి రూ.8కోట్లు మంజూరు చేయించారు. ఫలితంగా నూతన హంగులతో మార్కెట్ త్వరలోనే వినియోగంలోకి రానుంది.

ఇల్లెందు కూరగాయల మార్కెట్ రాష్ట్రంలోనే ప్రసిద్ది గాంచింది. సికింద్రాబాద్ మొండా మార్కెట్‌తో పోటీపడింది. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో వంద గదుల కాంప్లెక్స్‌తో ఒకప్పుడు కలకలలాడింది. వందలాది మంది వ్యాపారులు మార్కెట్ ఆధారంగా జీవించేవారు. మరికొందరికి ఉపాధి చూపింది. 1886లో సింగరేణి కార్మికులను దృష్టిలో పెట్టుకుని పట్టణ నడిబొడ్డున మార్కెట్‌ను ప్రారంభించారు. ఒక వస్తువంటూ కాదు ప్రతి వస్తువు మార్కెట్‌లో లభించేది. దశాబ్దాల పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే పోటీ పడింది. నాటి వలస పాలకులు విస్మరించడంతో అభివృద్దికి దూరమైంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో కోరం కనకయ్య ఇల్లెందు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోరం కృషి పట్టుదలతో రూ.8కోట్లు మంజూరు చేయించారు. డబల్ స్టేర్ భవనం పనులు పూర్తి కావచ్చాయి. త్వరలోనే వ్యాపారులకు వినియోగంలోకి రానుంది.

**-దొరకని వస్తువంటూ లేదు.**

ఇల్లెందు మార్కెట్‌లో ఒకప్పుడు దొరకని వస్తువంటూ చాలా మంది కితాబిచ్చేవారు. మొండా మార్కెట్‌లో లభించిన వస్తువులన్నీ ఇక్కడ లభించేవని చర్చించుకునేవారు. నిత్యావసర వస్తువులు, చికెన్, మటన్, చేపలు, కూరగాయలు, కిరాణం, హోటళ్ళు, వైన్ షాపులు, బార్బర్ షాపులు, అడవి ఉత్పత్తులు, బంక, జిగురు, బీపుర్లు, తేనే, విప్పపూలు తదితర వస్తువులన్నీ లభ్యమయ్యేవి. ఒక్క మాటలో చెప్పాలంటే గుండు పిన్ను మొదలు అన్ని జువెలరీ, పెట్రోల్, డీజిల్ తదితర అన్నీ అందుబాటులో ఉండేవి. నాటి పాలకులు మార్కెట్‌ను అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడంతో ఒక్కొక్కటీ అంతరిస్తూ వచ్చాయి.

**-మున్సి పాలిటీకి భారీ ఆదాయం.**

రూ.ఎనిమిది కోట్లతో అభివృద్ది జరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీకి భారీ ఆదాయం చేకూరే అవకాశం ఉంది. భారీ కాంప్లెక్స్ నిర్మాణంతో పూర్వ వైభవం సంతరించే అవకాశం ఉంది. ప్రస్తుతం తాయి బజార్,




పుత్‌పాత్ వ్యాపారులు రోజుకు రూ.20, కాంప్లెక్స్‌లో వ్యాపారం చేసే రూ.1500 మున్సి పాలిటీకి చెల్లించాల్సి ఉంటుంది. 200 షాపులకు సంవత్స రానికి రూ.40లక్షల ఆదాయం లభించే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే మార్కెట్ అభివృద్ధి జరగనుంది. పుత్‌పాత్ వ్యాపారులు రహదారులపై క్రయవిక్రయాలు చేయాల్సి న అవసరం ఉండదు. మార్కెట్ పూర్తైతే చితినిండా పని దొరికే అవకాశం ఉంటుంది. బొగ్గు చరిత్రకు అద్దం పట్టే రోజు వస్తుంది. ఆ దిశగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మార్కెట్ అభివృద్ధికి నాడు నిధులను మంజూరు చేయించారు.

**-మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేస్తా: కోరం కనకయ్య, ఎమ్మెల్యే**

మార్కెట్‌ను మరింత అభివృద్ది చేస్తా. బ్రిటీష్‌పాలకుల హయాంలో ఉన్న మార్కెట్‌గా తీర్చిదిద్దుతా. ఆ విధంగా విధి విధానాలను తయారు చేశా. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తా. గతంలో రూ.8కోట్లు నిధులు తీసుకొచ్చా. పనులు పురోగతి సాధిస్తున్నాయి. త్వరలోనే వ్యాపారులు క్రయవిక్రయాలను జరపొచ్చు. కేవలం మార్కెట్ కాదు ఇల్లెందు పట్టణంను రాష్ట్రంలోనే నెం.1 నిలబెట్టేందుకు తనవంతు కృషి చేస్తా.

# పేదింట వెలుగులు నింపుతున్న గృహజ్యోతి: ఎమ్మెల్యే కోరం

**-పురపాలకం పరిధిలో 5వేల కుటుంబాలకు లబ్ధి: ఛైర్మెన్ దమ్మాలపాటి**
**-నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం ప్రారంభం**

ఇల్లెందు టౌన్ (టేకులపల్లి), ప్రభాతవార్త: పేద, మధ్య తరగతి కుటుంబాల్లో గృహజ్యోతి పథకం వెలుగులు నింపుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఇల్లెందు నియోజకవర్గంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిచి లబ్ధిదారులకు జీరో



బిల్లులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. అమలు చేసిన నాలుగు గ్యారెంటీలలో గృహజ్యోతి పథకం ద్వారా పేద, మధ్య తరగతి గృహాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కరెంటు బిల్లులు కట్టలేక ఎంతో మంది పేద, మధ్య తరగతి కుటుంబాలు చీకట్లోనే మగ్గాయని అన్నారు. కరెంటు బిల్లు ఒక నెల కట్టకపోతే కరెంట్ కట్ చేసేవారని దీంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం గృహజ్యోతి



పథకంను అమలు చేసి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేసిందని అందులో బాగంగానే జీరో బిల్లులను లబ్ధిదారులకు అందిస్తున్న క్రమంలో ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న ఉచిత బస్, ఆరోగ్య శ్రీ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతున్న క్రమంలో ఇప్పుడు ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ పథకాలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం వచ్చిందని అన్నారు. మరో రెండు గ్యారెంటీల అమలుకు సైతం ప్రభుత్వం సిద్ధంగా ఉందని త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని తుంగలో తొక్కాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల లోపలే ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేసి చూపించిందన్నారు. అర్హత ఉండి లబ్దిదారులుగా ఎంపికకాని వారు వెంటనే స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల జిరాక్స్ సంబంధిత ఆధారాలను అందజేయాలని సూచించారు.

**పురపాలకంలో 5వేల కుటుంబాలకు లబ్ధి: దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఛైర్మెన్**

ఇల్లెందు పురపాలకం పరిధిలో గృహజ్యోతి పథకాన్ని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ మేరకు లబ్దిదారులకు గృహజ్యోతి పథకంలో బాగంగా జీరో బిల్లులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు పురపాలకం పరిధిలో మొత్తం 5వేల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనతో గృహజ్యోతి పథకం ప్రారంభించడం



ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ గృహజ్యోతి పథకం వరంగా మారనుందని అన్నారు. పేదింట వెలుగులు నిండాలని సోనియాగాంధీ సూచనతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి చేస్తుందని అన్నారు.

పురపాలకంలో అర్హులై జీరో బిల్లులు రాని వారు తమ ధృవీకరణ పత్రాలను ఇల్లెందు పురపాలక కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌లో అందజేయాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు సైతం ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## ఇల్లందు ఏరియాలో ఫిబ్రవరి నెల 88శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందు,అర్బన్,మార్చి, ప్రభాతవార్త4: ఇల్లందు ఏరియా పరిధిలో సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యానికిగాను కేవలం 88 శాతం మాత్రమే సాధించినట్లు జీఎం జాన్ ఆనంద్ శనివారం విడుదలచేసిన ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్పత్తి లక్ష్యం 5,17 లక్షల టన్నులుగాను, 4.51లక్షల టన్నులు సాధించారన్నరు. ఈ బొగ్గును రైల్వేద్వార 1.74లక్షల టన్నులురోడ్డు మార్గం ద్వార 0.67టన్నుల బొగ్గును రవాణ చేసినట్లు తెలిపారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించిన కార్మికులకు అధికారులకు ఈ సందర్బంగ అయన కృతజ్ఞతలు తెలిపారు.




## అంగన్‌వాడీలకు వేసవి సెలవులను ప్రకటించాలి



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: అంగన్‌వాడీలకు వేసవికాలం సెలవులను వెంటనే ప్రకటించాలని సిఐటియూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీడీపీవో లక్ష్మిప్రసన్నకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీలలో పనిచేస్తున్న టీచర్లకు, అటెండర్లకు, పిల్లలకు వేసవి కాలం సెలవులను వెంటనే ప్రకటించాలని అన్నారు. బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్టేషనరీ, గ్యాస్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, ప్రాజెక్టు కార్యదర్శి, అధ్యక్షులు, కోశాదికారి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


## ఎంపీ వద్దిరాజును కలిసిన దిండిగాల

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



రాజ్యసభకు రెండవసారి ఎంపికైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రను భారాస ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, భారాస వ్యవస్థాపక నాయకులు దిండిగాల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం ఆయన నివాసంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా దిండిగాల మాట్లాడుతూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రెండవ సారి రాజ్యసభ ఎంపీగా ఎన్నికకావడం సంతోషకరమన్నారు. ఆపదలో ఉన్నవారికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆపన్న హస్తం అందిస్తూ తనలోని మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలో వద్దిరాజు రవిచంద్ర సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని అన్నారు. రాజ్యసభ ఎంపీగా నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు.

## పూత్‌పాత్‌లపై దుఖాణాల తొలగింపు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకం పరిదిలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా ఉన్న దుఖాణాలను ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో తొలగించారు. కొంతమంది దుఖాణా దారులు తమ దుఖాణాల ఎదుట ఉన్న స్థలంలో ఇష్టానుసారంగా ట్రాఫిక్‌కు అంతరాయంగా బండ్లను ఏర్పాటు చేయడంతో పురపాలక అధికారులు వాటిని తొలగించే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. అంతే కాదు కొంతమంది తోపుడు బండ్ల వ్యాపారులు సైతం రహదారులపైనే బండ్లను పెట్టడం మరికొందరూ పూత్‌పాత్‌ను పూర్తిగా ఆక్రమించుకోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలగడం ప్రజల రాకపోలకు ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడట్టడం జరిగిందని ఇల్లెందు పురపాలక అధికారులు పేర్కొన్నారు.

# దమ్మపేట జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం

### ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్

దమ్మపేట, మార్చి 2 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటకు మంజూరి కాబడిన జూనియర్ సివిల్, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌ను శనివారం ప్రారంభించడం



జరిగింది. దమ్మపేట సమీప మల్లారంలో గల ఎస్టీ హాస్టల్ భవనాన్ని కోర్టుకు కేటాయించారు. ఈ క్రమంలో నిర్మాణం పూర్తయిన కోర్టు భవన సముదయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి



జస్టిస్ ఇవి వేణుగోపాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతంలో మెజిస్ట్రేట్ ఏర్పాటు చేయాలంటే ఎన్నో నిబంధనలు ఉంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ కోర్టు ఏర్పాటు చేసే క్రమంలో ఎన్నో అవరోధాలు, అడ్డంకులు రావడం జరిగిందని అన్నారు. గతంలో ఈ ప్రాంత క్లైట్స్ సత్తుపల్లి వెళ్ళేవారని బైఫరికేషన్ అనంతరం ఈ ప్రాంతం వారికి కొత్తగూడెం కోర్టుకు వెళ్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో దూరంగా ఉన్న కొత్తగూడెం వెళ్ళేందుకు ఈ మండలాల వాసులు అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇల్లందులో గల మెజిస్ట్రేట్‌ను ఇక్కడకు తీసుకు రావడానికి ఎంపి రాజేంద్రప్రసాద్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఇక్కడ కోర్టు ఏర్పాటు ఈ



ప్రాంత వాసులు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని అన్నారు. కాగా కోర్టు ఏర్పాటుకు గత మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ప్రస్తుత ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎంతోఓ కృషిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడి జ కాజా శరత్, జిల్లా జడ్జి వసంతపాటిల్, భీమపాటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో నిలిచిన మంచినీటి సరఫరా

### ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన గ్రామస్థులు

### ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): మండల పరిధిలోని గుమ్మడవల్లి పంచాయతీ కొత్తూరులో శనివారం గ్రామస్థులు మంచినీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారు. కొత్తూరు గ్రామానికి గత నాలుగు



నెలలుగా మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచి పోయింది. దీంతో గ్రామస్థులు సమీప పొలాలను, వాగులు ఆశ్రయిస్తూ నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో మంచినీటి కోసం అనేక అవస్థలు పడుతున్నారు. గ్రామంలో



గల నీటి సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన లేదని గ్రామస్థులు వాపోతున్నారు. దీంతో శనివారం గ్రామ ప్రధాన రహదారిని నిర్బంధించి ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ప్రభుత్వం వెంటనే గ్రామంలో గల మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిత్యం మంచినీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని కొంత మంది గ్రామంలో ఉండలేక బయటకు పోయే దుస్థితి వచ్చిందని అక్కడి వారు వాపోయారు. సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఆందోళన విరమించేది లేదని గ్రామస్థులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళన కారులతో మాట్లాడారు. కాగా కొత్తూరుతో సహా



అనేక గ్రామాలకు నీటి సరఫరా నిలిచి పోవడానికి కారణం అయిన తిరుమలకుంటలో భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తులను మిషన్ భగీరథ ఇంట్రా అధికారులు చేపట్టారు.

# మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభం

### పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

దమ్మపేట, మార్చి 2 (ప్రభాతవార్త): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రతీ పథకం ప్రజలకు చేరే విధంగా కృషిచేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురి లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా గృహజ్యోతి



పథకం ద్వారా 200ల యూనిట్ లోపు వారికి జీరో కరెంట్ బిల్లులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, తహశీల్దార్ నరేష్, పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం

మండల పర్యటనలో ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. మండల పరిధిలోని పార్కెలగండి పంచాయతీ పాకలగూడెం ప్రైమరీ స్కూల్‌ను జారె ఆకస్మికంగా సందర్శించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అందజేస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతోట కలిసి ఆయన భోజనం చేశారు.

# పేకాట రాయుళ్ళు అరెస్ట్

అన్నపురెడ్డిపల్లి, మార్చి 02, (ప్రభాతవార్త): మండల పరిధిలోని తంగెళ్ళగుంపు శివారు తోటలో పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను శనివారం తెల్లవారు జామున ఎస్సై షాహిన అదుపులోకి తీసుకున్నారు. ఆమె తెలిపిన వివరాలప్రకారం పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేయగా 6 గురు వ్యక్తులు దొరకారని, ఇద్దరు వ్యక్తులు పారిపోయారని, దొరికిన వారి నుండి 12,300 రూపాయల నగదు, 5 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.




# అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలి



దమ్మపేట, మార్చి 2 (ప్రభాతవార్త): ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కరుతూ శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ జ్యోతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించని కారణంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నెల జీతం, సమ్మె కాలం వేతనం, గ్యాస్ బిల్లులు, ఐదేళ్ళ నుండి ఆగిపోయిన స్టేషనరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు, సెక్టార్ మీటింగ్‌లకు హజారైన సందర్భంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు టిఎ, డిఎలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూరమ్మ, తిరుపతమ్మ, జ్యోతి, జయ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా



అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త): అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కరుతూ శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అటెండర్ ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించని కారణంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నెల జీతం, సమ్మె కాలం వేతనం, గ్యాస్ బిల్లులు, ఐదేళ్ళ నుండి ఆగిపోయిన స్టేషనరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు, సెక్టార్ మీటింగ్‌లకు హజారైన సందర్భంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు టిఎ, డిఎలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాధ, లక్ష్మి, కృష్ణవేణి, ప్రభ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బాలాజీ కళ్యాణం

అన్నపురెడ్డిపల్లి, మార్చి 02, (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీ



బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం స్వామివారికళ్యాణం ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో మొదలు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవితో స్వామివారి కళ్యాణాన్ని సాంప్రదాయ రీతిలో ఆలయ ప్రధానార్చకులుప్రసాదాచార్యులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. మేనేజర్ పాకాల వెంకటరమణ పర్యవేక్షణలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండాసిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# కామేపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమం కు సర్వం సిద్ధం

కామేపల్లి, మార్చి 2 (ప్రభాతవార్త): కామేపల్లి మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమంను ఆదివారం విజయవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లుడాక్టర్ నెల్లూరి చందన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన వివరాలను శనివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె వెల్లడించారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితీలలో కార్యక్రమం నిర్వహణ నిమిత్తం 41 బూత్‌లను, కొత్తలింగాల క్రాసురోడ్డులో ప్రయాణీకుల పిల్లల కొరకు ట్రాన్సిస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2900 ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అందుకు గాను 172 మంది సిబ్బందిని నియమించి వారికి శిక్షణ కూడా





ఇవ్వడం జరిగిందన్నారు. మండలాన్ని నాలుగు రూట్లుగా విభజించి మొబైల్ టీం పర్యవేక్షణలో కార్యక్రమంను పటిష్టంగా విజయవంతంగా నిర్వహించుటకు సర్వం సిద్ధం చేసినట్లు వివరించారు. పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో వైద్యసిబ్బంది, విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పోలియో మహమ్మారిని తరిమివేసి పోలియో రహిత సమాజంను నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నూరుశాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఇవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.రాజు, నరేందర్, శ్రీనివాసరావు, రమణ, ఎఎన్ఎం ఉషా, ఆశా కార్యకర్తలు కొర్ర నీల, వాంకుడోత్ విజయ, కమల తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం బహిరంగ సభ వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



ఇల్లందు, అర్బన్, మార్చి, ప్రభాతవార్త2: సీపీఐ ఎంఎల్‌లోని మూడు వర్గాలు సంయుక్తంగా ఖమ్మంలో నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతు ఇఫ్టు అధ్వర్యంలోబహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్స్ ను శనివారం ఆవిష్కరించారు. జేకే కాలనీ, సివిల్, ఓసీ, సోలార్, రైస్‌మిల్ ప్రాంతాల్లో నిర్వహించినజనరల్‌బాడీ సమావేశాల్లో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ షావాలి పాల్గొని మాట్లాడుతూ, , బిజేపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ ద్వారా సంక్రమించిన హక్కులను కాలరాస్తుందన్నారు. బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులపై ప్రభుత్వాలపై ఐటీ, ఈడీ, సీబిఐలను ఉసిగొలిపి అణిచివేతకు గురిచేస్తుందన్నారు. దీని కోసం అన్ని పార్టీలు ఏకతాటిపై వచ్చి రాజ్యాంగ వ్యతిరేఖ శక్తులను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిఇలా ఉండగ ఖమ్మంలో మార్చి 4న జరిగేబహిరంగ సభను విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేక శ్రీను, చార, రాజేశ్వరి, మంజు, లిలా, తరుణ్, సైదా, నరేష్ సంజీవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వైరా, మార్చి 02, (ప్రభాతవార్త): వైరా మున్సిపాల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఈ ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ చిరు కానుకను స్వీకరించి మీ ఆర్థిక అవసరాలను బట్టి ఉపయోగించుకోండి అని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వంతోనే పేదలకు ఆర్థిక అభివృద్ధి జరిగిందని, ఇతర ఏ పార్టీలైనా వాళ్ళ స్వాలంభనకు పనిచేస్తుంది కాని కాంగ్రేస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. రానున్న రోజుల్లో మరెన్నో ప్రోత్సాహాలతో కాంగ్రేస్ ప్రభుత్వం మీ ముందుకు చేస్తుందని రేపు జరగబోయే లోకసభ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు మీ అందరి మద్దతు కావాలని కాంగ్రేస్ పార్టీని



ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సి రెడినడ, దార్న రాజశేఖర్, మచ్చా బుజ్జి, వైరా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

వైరా, మార్చి 02, (ప్రభాతవార్త): వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ సమీక్ష నిర్వహించారు. శనివారం ఆయన ఆలయాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లు పూరినత చేయాలని అధికారులకు సూచించారు. మూడు రోజులపాటు జరగనున్న జాతరకు వేలాది మంది భక్తులు, ప్రజలు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని, భక్తులకు అవసరమైన విద్యుత్ త్రాగునీటి సమస్య స్థానాలకు నీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. అనంతరం జాతర పోస్టర్‌ను విడుదల చేశారు. అభివృద్ధి రూ. 3.20ఒట్లు మంజూరు చేసిందని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో ఉచిత విదునయత్ పథకాన్ని ప్రారంభించారు. శివపార్వతుల కళ్యాణ మహోతనసవానికి రాష్ట్ర మంత్రులు సైతం హాజరవుతారని తెలిపారు. కార్యక్రమాలకు పలు శంకుస్థాపనలు ప్రారంభించి రూ. 9లక్షలతో అంతర్గత సిమెంటు రోడ్లకు శిలాఫలకం శంకుస్థాపన చేశారు. అనంతరం నారపనేనిపల్లి గ్రామంలో రూ. 5లక్షలతో



సిమెంటు రోడ్డు శిలాఫలకం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముసలిమడుగు గ్రామంలో రూ. 5లక్షలతో అంతరర్గత సిమెంటు రోడ్డు శిలాఫలకాన్ని రాందాస్‌నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడివో, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, శీలం వెంకటనర్సి రెడ్డి, చింతనిప్పు రాంబాబు, దార్న రాజశేఖర్, పమ్మి అశోక్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు, పంచాయతీ ఇంచార్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవదాయశాఖ అధికారులు, ప్రజలు

## అవిశ్వాస తీర్మానం పై 19న ఓటింగ్

కామేపల్లి, మార్చి 2 (ప్రభాతవార్త): కామేపల్లి పిఏసీఎస్ ఉపాధ్యక్షుడు కాట్రాల రోశయ్య పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ సొసైటీ డైరెక్టర్లు నోటీసు ఇవ్వడంతోడిసివో ఆదేశాల మేరకు ఈనెల 19న ఉదయం 11 గంటలకు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించుటకు సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఈవో గాదె నాగయ్య శనివారం తెలిపారు. ఈ మేరకు సంఘం పరిధిలోని డైరెక్టర్లకు సమాచారం కూడా ఇప్పటికే అందించడం జరిగిందని తెలిపారు.

## 4న మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి

కామేపల్లి, మార్చి 2 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాసురోడ్డులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 4న ఉదయం 9గంటలకు రాంరెడ్డి వెంకటరెడ్డి 8వ, వర్ధంతి నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శనివారం తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో శాసన సభ్యులు కోరం కనకయ్య, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, పొంగులేటి క్యాంపు ఆఫీసు ఇంఛార్జి దయాకర్‌రెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. , రాంరెడ్డి అభిమానులు విరివిగా పాల్గొని ఈ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## ఒకే ఒక్కడు...మూడు ప్రభుత్వ కొలువులు

కొణిజర్ల, మార్చి 02, (ప్రభాతవార్త): ఒకే ఒక్కడు మూడు ప్రభుత్వ కొలువులు (ఉద్యోగాలు) సాధించి ఘనతకెక్కడంతో అభినందనలు వెల్లువెత్తాయి. మండల పరిధిలో పెద్ద మునగాల గ్రామానికి చెందిన చెరుకుమల్లి లక్ష్మయ్య స్వరాజ్యంల పెద్ద కుమారుడు చెరుకుమల్లి పురుషోత్తం ఇటీవల జరిగిన గురుకులాల పోటీ పరీక్షల్లో ఒకేసారి మూడు ఉద్యోగాలను (జేఎల్, పిజిటి, టిజిటి) ఉద్యోగాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు, స్నేహితులు మండలంలోని పలు పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి వేముల కొండ రమేష్ శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు ఎక్కువ సేవ చేసే గొప్ప ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించిన పురుషోత్తం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



## వైరా రిజర్వాయర్‌లో దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

వైరా, మార్చి 02, (ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లికి చెందిన ఇంటర్ విద్యార్థి గారపాటి ప్రవంత్(17) వైరా రిజర్వాయర్‌లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు తెలియాల్సి ఉంది. రిజర్వాయర్‌లో గాలింపు చర్యలు చేపట్టి పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు

## సూరంపల్లిపై దాడి హేయం: వేముల కొండ

కొణిజర్ల, మార్చి 02, (ప్రభాతవార్త): మండల కేంద్రమైన కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావుపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి గాయపరిచిన సంగతి విధితమే. ఇట్టి దాడిని కొణిజర్ల మండల సిపిఐ కార్యదర్శి వేముల కొండ రమేష్ శుక్రవారం ఓ ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పనిచేస్తూ ప్రజలతో మమేకమైన సూరంపల్లిపై దాడి హేయమైన చర్య అని, సంబంధించిన వ్యక్తులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకొని ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా సంబంధించిన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

వైరా, మార్చి 02, (ప్రభాతవార్త): లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు చొరవతో శనివారం ఉదయం వైరాలో జరిగిన కారు ప్రమాదంలో స్వర్గస్థులైన రాయల శ్రీనివాసరావు నేత్రాలను వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఖమ్మం నేత్రనిధికి అందించిన సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరొక ఇద్దరికి చూపునిచ్చిన వాళ్ళం అవుతామని ప్రతిఒక్కరూ ఆ విధంగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకొని తమ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

## నిరుద్యోగ విద్యార్థినికి లాప్టాప్ అందజేత

వైరా, మార్చి 02, (ప్రభాతవార్త): వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుద్యోగిగా ఉంటూ ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థినికి లాప్టాప్ అందజేయడం చాలా సంతోషమని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధుసూదన్‌రావు అన్నారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులుపెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన నంబూరు శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తాటిపూడికి చెందిన నువ్వుల భువనేశ్వరి లాప్టాప్‌ను అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, నంబూరు రామారావు, నంబూరు శ్రీనివాసరావు, కామిరెశెట్టి శ్రీధర్, తాడికొండ రాము, చెరుకూరి శ్రీనివాసరావు, శీలం పిచ్చిరెడ్డి, నంబూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి

## నియోజకవర్గంలో గృహజ్యోతి ద్వారా 51259 మందికి లబ్ధి సత్తుపల్లిలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





సత్తుపల్లి, మార్చి 2, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల హామీల్లో భాగంగా శనివారం నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహ జ్యోతి పథకం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ప్రారంభించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 0 నుండి 200 యూనిట్ల విద్యుత్‌ను వినియోగించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా 0 బిల్లును లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాఘమయి అందించి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గృహజ్యోతి పథకం ద్వారా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 51,259 మంది విద్యుత్ వినియోగదారులకు 200 లోపు యూనిట్లు వినియోగించుకునే వారికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేయనుంది. ఈ పథకం ద్వారా నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలంలో 11,999 మంది,వేంసూరు మండలంలో 7808 మంది, పెనుబల్లి మండలంలో 14151 మంది, కల్లూరు మండలంలో 17469, తల్లాడ మండలంలో 14,381 మందికి మండలాల వారిగా ఈ గృహ జ్యోతి పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ లబ్ధి పొందనున్నారని ఆమె అన్నారు. ఈ విద్యుత్‌ను వినియోగదారులు పొదుపుగా ఉపయోగించుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరుతున్నారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా నియోజకవర్గంలోని గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం లేకుండా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాఘమయి ఎమ్మెల్యే రాఘమయి విద్యుత్‌శాఖ సిబ్బందికి సూచించారు. ఈ పథకం ద్వారా 200 యూనిట్లు లోపు విద్యుత్‌ను వాడుకున్న వారికే ఉచితమని, 200 యూనిట్లు దాటిన వారికి యదావిధిగా కరెంటు బిల్లుల చెల్లించాల్సి ఉంటుందని, కాబట్టి విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలలో భాగంగా దశల వారిగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని, దీనిలో భాగంగా గృహ జ్యోతిని ప్రారంభించడం జరిగిందని,ఇది ప్రజలకు అనుకూలంగా ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డిఇ ఎల్. రాము నాయక్, ఎడి ప్రసాద్‌బాబు మరియు మున్సిపల్ కమిషనర్ రవి బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు వల్లగుళ్ళ నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, పింగళి సామ్యుల్, గోలి ఉపేంద్ర శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, కమల్ పాషా. బి.., సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ ఏఇ ఎస్. సుజాత, శరత్ బాబు, అనీల్, అంకారావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

పెనుబల్లి, మార్చి 02, ప్రభాతవార్త: మండల పరిధిలోని మండాలపాడు గ్రామ వాగు నుండి ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మండాలపాడు గ్రామానికి చెందిన తడికమళ్ళ మన్మధరావు తన యొక్క టిఎస్ 28 హెచ్ 0517 నెంబరుగల మహేంద్ర ట్రాక్టర్ నెంబర్, నెంబర్‌లేని ట్రక్కు ద్వారా ప్రభుత్వానికి చెందిన మండాలపాడు వాగు నుండి ఇసుకను త్రవ్వి అధిక ధరలకు పెనుబల్లి మండల చుట్టు ప్రక్కల గ్రామాలకు సరఫరా చేస్తుండగా, పట్టుకుని పంచనామా నిర్వహించి ఇసుకతో సహా ట్రాక్టర్లు సీజ్ చేసి సదరు తడికమళ్ళ మన్మధరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులకు శనివారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, గొల్లగూడెం గ్రామ సెక్రటరీ యాకయ్య, తేలూరి బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త: జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తల్లాడలో శనివారం డిజిటల్ చెల్లింపులపై కళాజాత ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా



యోజన పథకాల ఇన్సూరెన్స్‌ల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు అకౌంట్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ కౌన్సిలర్ బి. మురళీమోహన్‌రావు, హెచ్‌ఎం పి. ప్రసూన, ఉపాధ్యాయులు, డి. కమలాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతానికై ర్యాలీ



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త: నేడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ వైద్యాధికారి ఐ. రత్న మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్ర మైన తల్లాడలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్ళలోపు చిన్నారులకు వంద శాతం పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పలు కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 4, 5 తేదీల్లో ఇంటింటికి తిరిగి పోలియో వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, టిబి సూపర్‌వైజర్ సురేష్, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, మార్చి 2, ప్రభాతవార్త: సత్తుపల్లి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు దంపతుల కుమారుడు లక్ష్మణ్ సాయి, ప్రత్యూషల రిసెప్షన్ వేడుక సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్‌లో జరిగాయి. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆయన సతీమణి మహాలక్ష్మీ , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు దంపతులు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ దంప తులు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరిస్తాం



సత్తుపల్లి, మార్చి 2, ప్రభాతవార్త: సత్తుపల్లి సింగరేణి ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు తెలిపారు. శనివారం సత్తుపల్లిలో కాంట్రాక్టర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంట్రాక్టర్‌లు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను జిఎం అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్‌లకు రావాల్సిన వివిధ రకాల బిల్లులు ఉద్దేశ పూర్వకంగా ఆలశ్యం చేస్తున్నారని, కాంట్రాక్టర్లు జిఎం దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులకు జిఎం షాలెం రాజు కాంట్రాక్టర్ల సమస్యల విషయంలో ఆలశ్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కింది స్థాయి అధికారులకు ఆయన ఆదేశించారు. కింది స్థాయి అధికారులు ఉద్దేశ పూర్వకంగా ఏమైనా ఆలశ్యం చేసినా అటువంటి అధికారులపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా జిఎం హెచ్చరించారు.

## బాధ్యతలు చేపట్టిన కల్లూరు ఆర్డిఓ శ్రీనివాస్

కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త: కల్లూరు ఆర్డిఓగా శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత ఆర్డిఓ అశోక్ చక్రవర్తి బదిలీపై వెళ్లడంతో శనివారం సాయంత్రం అశోక చక్రవర్తికి వీడ్కోలు పలికి, నూతన ఆర్డీఓ శ్రీనివాస్‌కు తహశీల్దార్లు, సిబ్బంది స్వాగతం పలికారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



పెనుబల్లి రూరల్, మార్చి 02, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన గర్నెపూడి నారాయణ, వెంకట రమణ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమంలో శనివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డుకు విద్యుత్ కనెక్షన్ అనుసంధానం చేసుకోండి



కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉండి అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం క్రింద 18 వేల మంది ఉచిత విద్యుత్ పొందేందుకు అర్హులైనట్లు విద్యుత్ అధికారులు గణేష్, తిరుపతయ్యలు తెలిపారు. తెల్లరేషన్ కార్డుకు విద్యుత్ కనెక్షన్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.



# జిల్లా కాంగ్రేస్ నేత పొంగులేటి ప్రసాదరెడ్డి విస్తృత పర్యటన

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి శనివారం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అలాగే, పలువురు బాధిత కుటుంబాలకు ఆయన ఆర్ధిక సహాయం చేసారు. ముజ్జుగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రేగుల చిన్నపుల్లయ్య భార్యను ఆయన పరామర్శించారు. షేక్.కన్నాసాబ్, జాన్‌బీలను, మరొక ఇంట్లో వికలాంగ చిన్నారిని ఆయన పరామర్శించారు. అనాసాగరంలో నళ్ళగుండ సావిత్రమ్మ, గూనగుంట్ల వెంకయ్య, అనంతరామయ్య ఇళ్ళకు వెళ్ళి ఆయన పరామర్శించారు. ఆతర్వాత సదాశివపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న యండ్రాతి ప్రమీాల, విఆర్ఏ నోచిన రోషయ్యలను ఆయన



పరామర్శించారు. అలాగే, బైరవునిపల్లి గ్రామంలో పొంగులేటి ప్రసాదరెడ్డి మోటార్‌సైకిల్ పై కాంగ్రేస్, సిపిఐ నాయకుల ఇళ్ళకు వెళ్ళి ఆయన పరామర్శించారు. నూతనంగా వివాహం చేసుకున్న పలువురు నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, గువ్వలగూడెంలో జరిగిన కాంగ్రేస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పొంగులేటి ప్రసాదరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, ముత్తినేని వీరయ్య, రాయపూడి నారాయణరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, గూడవల్లి రామబ్రహ్మం, లక్కం ఏడుకొండలు, జెగ్రిపోతుల అంజనీ, వజ్జ శ్రీనివాసరావు, కట్టెకోల సుధాకర్, కడియాల శ్రీనివాసరావు, వంగవీటి నాగేశ్వరరావు, బచ్చలికూర నాగరాజు, కొండబాల రాంబాబు, గోళ్ళ శ్రీనివాసరావు, కడియాల నరేష్, చిలకబత్తిన వీరబాబు, మరికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండలంలో పొంగులేటి పర్యటన

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త*

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం ఖమ్మం రూరల్ మండలంలో ముమ్మరంగా పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరయ్యారు. సత్యనారాయణ పురంలో మామిడి శ్రీను కుమారుడు నాగరాజు-



జ్యోత్స్న నవ దంపతులను ఆశీర్వదించారు. ఇంకా తల్లంపాడు, ఆరెంపుల, చింతపల్లి, కొండాపురం, వాల్యాతండాల్లో నూతన జంటలను ఆశీర్వదించారు. సత్యనారాయణ



పురంలో కనకంటి లచ్చరెడ్డి, ఆరెంపులో బండి జగదీష్ నివాసాలకు వెళ్లి తేనేటి విందు



స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, రామ్మూర్తి నాయక్, తమ్మినేని నవీన్, కె.వి.చారి, దండ్యాల బాబు, ఏనుగు వెంకట రెడ్డి, ఆజ్మీరా ఆశోక్ నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, భుజంగ రెడ్డి,



కొప్పుల చంద్రశేఖర్, ముత్యం చిన్న కృష్ణారావు, తోట వీరభద్రం, అంబటి సుబ్బారావు, ధరావత్ బాబు, మద్దికిశోర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, తిప్పి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్లపూడి భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి : ప్రజాపంథా

*గుండాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

నేడు ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభకు ప్రజలు, మేధావులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఈసం శంకరన్న, వాంకుడోత్ అజయ్‌లు అన్నారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పార్టీల విలీన బహిరంగ సభను, ప్రజాప్రదర్శనను విజయవంతం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కుల రాజకీయాలను పెంచిపోషించి అనేక



దాడులకు పాల్పడి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ప్రతీ పేదవాడిని ఆదుకుంటామని చెప్పి బడా పారిశ్రామిక, పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచిపోషిస్తుందని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు హామీలను ఇచ్చి మరిచిన బిజేపీ ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం మంగయ్య, తెల్లం రాజు, సనప కుమార్, ఈసం కృష్ణ, దుగ్గి రియాజ్, జగన్, రామన్న, శ్రావన్, ఆల్యా, సురేశ్, కృష్ణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

*ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త2:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా పనిచేసిన దుద్దిపాళ శ్రీపాదారావు జయంతి వేడుకలను సింరేణి జీఎం కార్యాయలంలో ఘనగా శనివారంనిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు నివాలిలర్పించారు. ఎస్ఓటు జీఎం మాట్లాడుతూమల్లారపు మల్లయ్య మాట్లాడుతూ,స్పీకర్ శ్రీపాదారావు రాజకీయ జీవితం నేటి పాలకులకు ఆదర్శంగా నిలవాలన్నారు.మూడు సార్లు మంథని నుంచిఎమ్మెల్యేగా గెలిచి ఆదర్శవంతగ నిలిచాడన్నారు.ఈ కార్యక్రమంలో డీవైజీఎం పర్సనల్ మోహన్‌రావు,ఐటీ సుధాకర్,సాయిస్వ రూప్,లచ్చిరాం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు క్రీడాపోటీలు

*ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త3:*



ఈ నెల 8న జరుపుకునే మహిళా దినోత్సవాన్ని పూరస్కరిం చుకోని సింగరేణిలో పనిచేస్తున్న కార్మిక కుటుం బాలోని మహిళలకు,మహిళా కార్మికులకు సేవా సమితి అధ్యక్షురాలు మిన్ని ఆనంద్ ఆదేశాల మేరకు క్రీడాపోటీలను నిర్వహించన్నుట్లు సీనియర్ పర్సనల్ మేనేజర్ సాయిస్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగ శనివారం జేకే సింగరేణి పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,ఈ పోటీల్లో కార్మికుల కుటుంబ సభ్యలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఇందులో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు బహుమతులు అందించన్నుట్లు తెలిపారు.




## ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు




*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు శనివారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటం వద్ద స్దానిక ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో యం.ఎర్రయ్య పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, టైపిస్టు ఎస్‌కే.హుస్సేన్, మండల కాంగ్రేస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్ తినలేదని కన్నకొడుకును చితకబాదిన తండ్రి

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*



చికెన్ తినలేదని కన్నకొడుకును చితకబాదిన సంఘటన విషయమై శనివారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ కేసు నమోదైంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలంలోని అనాసాగరం గ్రామంకు చెందిన లింగం శ్రీనివాస్, మహేశ్వరి ద ంపతులకు తొమ్మిదేళ్ళ కుమారుడైన మురళీ తీవ్ర జ్వరంతో అనారోగ్యంకు గురైనాడు. తీవ్ర జ్వరంతో ఉన్న కుమారుడు మురళీని తండ్రి లింగం శ్రీనివాస్ చికెన్ తినమని చెప్పగా తినక పోవడంతో శుక్రవారం విచక్షణా రహితంగా కొట్టాడని, దీంతో మురళీ తీవ్రంగా గాయపడ్డాడని కుమారుడి తల్లి మహేశ్వరీ నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. తన కుమాడిని తీవ్రంగా గాయపర్చిన భర్త శ్రీనివాస్ పై తగిన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. గాయపడిన కుమారుడు మురళీకి స్దానిక ప్రభుత్వ హస్పిటల్‌లో వైద్యం చేయించారు.

## మంత్రి పొంగులేటి ఔదార్యానికి కృతజ్ఞలు తెలుపుకున్న బాధితుడు

*ఖమ్మం రూరల్, మార్చి02, ప్రభాతవార్త*



సరిగ్గా రెండు నెలల క్రితం తిరుమలాయపాలెంలో ప్రజాపాలన సభ ముగించుకుని మంత్రి పొంగులేటి ఖమ్మం వస్తున్న సమయంలో ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి వద్ద వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గమనించిన మంత్రి హుటాహుటిన తన కాన్వాయ్‌ను ఆపి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి ధైర్యం చెప్పారు. అనంతరం 108 ద్వారా ఖమ్మంలోని తన కిమ్స్ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చొరవ చూపారు. ప్రస్తుతం తీవ్ర గాయాల పాలై కోలుకున్న వ్యక్తి కుటుంబ సమేతంగా రెండు రోజుల క్రితం ఖమ్మం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివా



సరెడ్డిని క్యాంపు కార్యాలయంలో శనివారం కలిశారు. తనపట్ల చూపిన ఔదర్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ఆరోగ్యం సరిగ్గా చూసుకోవాలని బాధితుడికి మంత్రి పొంగులేటి సూచించారు. ఎల్లవేళలా ఆపదలో అండగా ఉంటాననే భరోసా ఇచ్చారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం, మార్చి3, ప్రభాతవార్త:**
నేటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో పల్స్ పోలియోకు సంబంధించి పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అపడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్య క్రమాన్ని చేపట్టామన్నారు. 4,5 తేదిల్లో కూడా పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1,30,747 మంది ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించినట్లు వారందరికి చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. 950 పోలియో బూత్‌లు రైల్వే,బస్‌స్టేషన్ల వద్ద 30 బూత్‌లు ఏర్పాటు చేశామని అన్నారు.30 మొబైల్ కేంద్రాలు,3800 మంది సిబ్బంది,95 మంది సూపర్‌వైజర్‌లతో పల్స్ పోలియో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. వందశాతం 0-5శాతం పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేలా పక్కా కార్యచరణ చేసినట్లు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాదికారి డా.సుబ్బారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా.ప్రమీల,జిల్లా పౌరసంబంధాల అధికారి ఎంఏ.గౌస్,డెమోలు కాశీనాధ్, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎఫ్‌సి అడ్వైజరీ సభ్యులుగా కన్నెదారి

## సారపాక వాసికి దక్కిన అరుదైన గౌరవం






**బూర్గంపహాడ్, మార్చి 2, ప్రభాతవార్త:**
సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేట్ (సిబిఎఫ్‌సి) అడ్వైజరీ కమిటి సభ్యునిగా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన కన్నెదారి వరప్రసాద్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది.కేంద్ర స్థాయిలో ఫిలిం ఇండస్ట్రీస్‌కు సంబంధించిన బోర్డులో సభ్యునిగా డిసెంబర్ 2025వరకు కొనసాగే విధంగా నియమించింది.బిజేపిపార్టిలో వరప్రసాద్ సేవలకు దక్కిన గౌరవం అని జిల్లా బిజేపి కమిటి హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర పరిధిలో పనిచేసే సెంట్రల్ బోర్డులో ఒక చైర్‌పర్సన్ 23 మంది సభ్యులతో కూడిన కమిటి పనిచేస్తుంది.భారతదేశ వ్యాప్తంగా 9రిజియన్ కార్యాలయాలు కలిగి ఉంది. ఇటువంటి ప్రాముఖ్యతను సంతరించుకున్న కమిటిలో అడ్వేజరీ కమిటి సభ్యులుగా నియమించిన కేంద్ర ప్రభుత్వానికి వరప్రసాద్ కృతజ్ఞత తెలియజేశారు.



# పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాల కు విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

## -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**
2024-25 విద్యా సంవత్సరంకు గాను గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆరుగురు(6) గిరిజన విద్యార్థులు కోయ-03, లంబాడ-02, మిగిలిన గిరిజన కులాల వారికి-01, లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్, హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి ప్రవేశం డేస్కాలర్‌గా కల్పించుటకుగాను విద్యార్థుల ఎంపిక కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తమ కుమార్తె, కుమారునియొక్క దరఖాస్తులు సంచాలకుల వారి కార్యాలయంల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ భద్రాద్రికొత్తగూడెం కార్యాలయం నుండి పొంది సంబంధిత ధ్రువీకరణ పత్రములు జతపరిచి ఈనెల 11వ తేదీ రోజున సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని ఆయన అన్నారు. విద్యార్థి తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం పట్టణవాసులకు రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000లకు మించరాదని, ఇట్టి ధ్రువీకరణ పత్రము తహసిల్దార్‌చే ఇటీవల కొత్తగా(మీసేవ ద్వారా) జారీ చేసినదై ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థులు 01 జూన్ 2017 నుండి 31.5.2018లోపు జన్మించిన వారై ఉండాలని, ఇట్టి జనన ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ బోర్డుచే గ్రామంపాయతీ లేక తహసిల్దాట్‌చే జారీ చేసినదై ఉండాలని, విద్యార్థుల కులము, నివాస ధ్రువీకరణ పత్రములు సంబంధిత తహసిల్దార్‌చే జారీ చేసిందై ఉండాలని, పూర్తి చేసిన దరఖాస్తులతో పాటు పాస్పోరట్ట సైజ్ ఫోటోలు(03) ఆధార్ కార్డు, ఆదాయం, కులం, నివాసం, జనన ధ్రువీకరణ పత్రములు నకలు కాపీలు గెజిటెడ్ అధికారిచే అటే స్టేషన్ చేసి జతచేయాలని, ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా తీసుకొని రావాలని ఆయన అన్నారు.

# పోలీసుల అదుపులో మావోయిస్టు దళ సభ్యుడు అడమయ్య



## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 2 - ప్రభాతవార్త:**
సీపీఐ మావోయిస్టు పార్టీ ఇల్లెందు నర్సంపేట దళ కమిటీ సభ్యుడు పూనెం అడమయ్య అలియాస్ గణేష్ శనివారం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. ఆళ్లపల్లి మండలం అడవి రామారం గ్రామానికి చెందిన అడమయ్య అలియాస్ గణేష్ 2023 జనవరిలో మావోయిస్టు పార్టీలో చేరి రెండు నెలల పాటు పార్టీలో కొరియర్‌గా పనిచేసి తర్వాత ఇల్లెందు, నరసంపేట ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు, అలియాస్ పాపన్న దళలో సభ్యుడిగా పనిచేస్తున్నాడన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు బడే చొక్కారావు అలియాస్ దామోదర్, జేఎంఎండబ్ల్యూ ఏరియా కమిటీసభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, ఇల్లెందు నరసంపేట ఏరియా కమిటీ నాయకులు చెప్పిన మాయమాటలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీలో చేరినట్లు తెలిపారు. కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని అడ్డుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయాలన్నింటిని గ్రహించిన అడమయ్య పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయాడన్నారు.

# మావోయిస్టులారా ... హింసను వీడండి .. జనంలో కలవండి

## -చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు

**చర్ల, ప్రభాతవార్త :**




కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టు పార్టీ తెలంగాణలో మనుగడని ఎప్పుడో కోల్పోయిందని, మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం పనిచేసే నాయకులు, దళ సభ్యులు కోసం వారం కుటుంబసభ్యులు ఎంతగానో ఎదురుచూస్తున్నారని చర్ల పోలీసులు మండలంలోని పలు కూడళ్ళలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా మీ కుటుంబసభ్యుల కోసం మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే అన్ని రకాల ప్రతిఫలాలను అందజేసి పునరావాసం కల్పించే విదంగా పోలీసు శాఖ కృషి చేస్తుందని ఫ్లెక్సీల ద్వారా వెల్లడించారు.

# నగరంలో గంజాయిపై ఉక్కుపాదం



## ముగ్గురు వ్యక్తుల నుంచి కొనుగోలు మొత్తం 23మంది ఆరెస్టు పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**క్రైం ఖమ్మం, మార్చి2, ప్రభాతవార్త:**
నగరంలో విచ్చలవిడిగా ముగ్గురు వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తూ పట్టుబడిన 23మందిని శనివారం ఆరెస్టు చేశామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలో ఏసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గంజాయి ఉక్కుపాదంతో అణిచివేస్తామని ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ప్రధానంగా విద్యాలయాలు, కూడల్లి ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని యువకులు చెడుమార్గాన్ని ఎంచుకొని గంజాయి వ్యాపారంకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు.ఖానాపురంహావేలి పరిధిలోని గొల్లగూడెం రోడ్డులో చెరుకూరి మామిడితోటలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నక్రమంలో గంజాయి వ్యాపారంతో పాటు కియోకారు, ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్లు సైతం పట్టుబడ్డాయి.సుమారు లక్ష రూపాయలు విలువ చేసే నాలుగు కేజిల గంజాయి కారు,ఐపాడ్,7చరవాణిలు స్వాదీనం చేసుకున్నారు.ఈస్ట్‌గోదావరి జిల్లా రాజమండ్రి హౌసింగ్ కాలనీకి చెందిన మణికుమార్, ఖమ్మంనగరంలోని మమతరోడ్డునందు గల లోకేష్‌నాయక్,ఖానాపురంహావేలి స్టేషన్ పరిధిలోని అహ్మద్ అనే వ్యక్తుల ద్వారా మిగతా 23మంది గంజాయిని కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లో అన్ని సొమ్ము చేసుకోవడానికి పాల్పడుతున్న క్రమంలో పోలీసులకు చిక్కారు.ఈ విలేకర్ల సమావేశంలో ఏసిపి ఎస్వీరమణమూర్తి, సిఐలు రామకృష్ణ, రామకృష్ణ,భానుప్రకాష్,ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సంజీవరావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం టౌన్ సీఐగా ఆదివారం సంజీవరావు బాధ్యతలు చేపట్టారు. భద్రాచలం సీఐగా ఇటీవల వారం క్రితమే బదిలీపై వచ్చిన ఆర్.వెంకటేశ్వర్లును పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బదిలీ చేయగా నూతన సీఐగా సంజీవరావు బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు సంఘాల నాయకులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి సీఐ సంజీవరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భద్రాచలం పట్టణంలోని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధనకు నూతన సీఐ తన వంతు క్రియాశీలక పాత్ర పోషించి పట్టణ వాసుల మన్ననలు పొందాల్సిందిగా ఆకాంక్షించారు.

## గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లుల జారీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం కింద జీరో నుండి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా సారపాకలో శనివారం గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు పొందిన లబ్దిదారులకు జీరో బిల్లును ఏఈఈ ఉపేందర్, తన సిబ్బందితో కలిసి అందజేశారు. జీరో బిల్లు పొందిన లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంటింటికి తిరిగి జీరో బిల్లు వచ్చిన లబ్దిదారులకు విద్యుత్ శాఖ అందించారు. ప్రభుత్వంపై లబ్దిదారులు ప్రశంసలు జల్లు కురిపించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని ధర్నా

సారపాక, ప్రభాతవార్త :



తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు అధికారి ప్రమీలకు వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ప్రాజెక్టు అధికారి పై అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి జీ.పద్మ, బూర్గంపహాడ్ ప్రాజెక్టు నాయకులు అనసూర్య, కళ్యాణి, పుల్లమ్మ, పద్మ, కాంతమ్మ, దేవమణి, బోడమ్మ, జ్యోతి, మాలతి, సునీత, అరుణకుమారి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతను హత్య చేసిన మావోయిస్టులు

చర్ల ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడు కట్ల తిరుపతిని శనివారం మావోయిస్టులు హత్య చేశారు. సమీపంలోని కోయినార్‌లోని ఒక శుభకార్యానికి వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో ఆయన రాకను ముందుగానే గమనించిన మావోయిస్టులు మార్గమధ్యలో ఆపి కత్తులతో దాడి చేసి అత్యంత పాశవికంగా కత్తులతో పొడిచారు. గాయాలపాలైన ఆయనను చికిత్స నిమిత్తం బీజాపూర్ వైద్యశాలకు తరలిస్తుండగా మృతిచెందాడు. ఈయన మృతిని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్రయాదవ్ ధృవీకరించారు.

## జీవో ఎంఎస్ 3ను చట్టం చేయాలి -ఏటిప

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం రాజుపేట కాలనీలో శనివారం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ స్థానిక కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టికల్ 244(1) ప్రకారంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పేరా ఒకటి, రెండులను అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక షెడ్యూల్ ట్రైబల్స్‌కు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను జీవో ఎంఎస్ నెం.3ను ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్రంలోని మంత్రులకు, ఆదివాసీ ఎమ్మెల్యేలు వినతిపత్రాలు ఇచ్చామని, ఈ డీఎస్సీ నిర్వహణ ద్వారా ఆదివాసీ యువతకు తీవ్రమైన నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున, ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటించక తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏటీప రాష్ట్ర నాయకులు కొమరం నాగయ్య, కల్లూరి బొర్రయ్య, ఎన్.సత్యనారాయణ, సోయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీట్ ఆఫీసర్ సస్పెండ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ బీట్ ఆఫీసర్‌ను ఫారెస్టు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంతో చర్యలు తీసుకున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

## ప్రైవేటు ఎలక్ట్రీషియన్ సభ్యులు విధుల్లో జాగ్రత్తలు పాటించాలి

దుమ్ముగూడెం, మార్చి02, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల ప్రైవేటు ఎలక్ట్రీషియన్ టెక్నిషన్ ఫెడరేషన్ సమావేశం దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో ఉన్న ప్రసాద్ ఎలక్ట్రికల్ షాపు వద్ద శనివారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. ఇటీవల గుండెపోటుతో మరణించిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ చింతల బాలరాజుకు యూనియన్ తరుపున ఆర్థిక అందించి ఆ కుటుంబానికి చేయూత ఇవ్వాలని, ఆయనకు వచ్చే లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి సభ్యుడు, ప్రతి నెల సభ్యత్వాన్ని ఖచ్చితంగా కట్టాలని, యూనియన్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షుడు బిలపాటి రాజు, కార్యదర్శి వందవాసు రాము, కోశాధికారి ముక్కెర రాంబాబు, నిట్ట అబ్బులు, ముక్కెర పృధ్వీ, సోడి భద్రం, సోంపాక రాజు, రామకృష్ణ, సందీప్, గౌరవ అధ్యక్షుడు శ్రీరాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్టియన్‌లకు ఇచ్చిన ఎస్సీ సర్టిఫికేట్‌లు రద్దు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం లోని క్రిష్టియన్‌లుగా ఉన్న వారికి ఇచ్చిన ఎస్సీ సర్టిఫికేట్‌లను రద్దు చేయాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాప క అధ్యక్షుడు జెట్టి వెంకట రాజు డిమాండ్ చేశారు. బీసీ(సీ)లుగా ఉన్న క్రిష్టియన్‌లకు ఎస్సీ సర్టిఫి కేట్‌లు ఇవ్వడంపై గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, పూర్తి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ కింది అధికారులను ఆదేశించగా ఇంత వరకు ఎటువంటి చలనం లేదని, దీనిపై వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయన ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెల అంతా సెలవులు ఇవ్వాలి

చర్ల, మార్చి02, ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్‌లకు, ఆయాలకు మే నెలలో సెలవులు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు డిమాండ్ చేశారు. చర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించి సీడీపీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు యం.విజయలక్ష్మి, సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడుతూ .. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పసిపిల్లలు, బాలింతలు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మార్చి 12 నుండి ఒకపూట అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతించాలని, మే నెల అంతా సెలవులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జీతం ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్ళు సత్యవతి, సావిత్రి, కృష్ణవేణి, శాంతి, భవాని, శమతకమ్మ, మణి, పుష్ప, నర్సమ్మ, మంగవేని, తదితతరులు పాల్గొన్నారు.

## మండలంలో పాయం పర్యటన

పినపాక, మార్చి 02, ప్రభాతవార్త



నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండలంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా కిష్టాపురం గ్రామానికి చెందిన పాయం ప్రసాద్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన బాధితుని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఆర్థిక సాయం అందజేశారు. సామర్లకోట గ్రామానికి చెందిన బొగ్గం వెంకటేశ్వర్లు, సోమమ్మ దంపతుల కుమారుడు శ్రీను, సమత వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తూరు గ్రామానికి చెందిన గొగ్గల సూర్యకాంతం కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంతఃత మరణించిన విషయం తెలుసుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని తనపై ఉన్న నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్క కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కొర్సా ఆనంద్, హరీష్, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పరిమి వెంకటేశ్వరరావు, తోలెం అర్జున్, కృష్ణ, శ్రీను, సాంబయ్య, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇ.బయ్యారం సిఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్

పినపాక, మార్చి 02, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా టి.కరుణాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్ఐ వెంకటప్పయ్య సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. చట్టవ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.